ANDHRA BHOOMI
SECUNDERABAD
Phone No 74003
ఉదయం ★ ★
Regd: A 394

ఆంధ్ర భూమి చందా రేట్లు

	పోస్టుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు 28-00	రు 23-00
అర్ధ సంవత్సరానికి	రు 15-00	రు 12-00
మూడు నెలలకు	రు 8-00	రు 6-00
నెలకు	రు 2-85	రు 2-25

ఆంధ్ర భూమి

ఎడిటర్: గోరా శాస్త్రి

110198

ఆంధ్ర భూమి ప్రకటన రేట్లు
క్లాజుయల్ 99 అం॥ వరకు
కంట్రాక్టు కాలం అం॥ 13 4-00
100 అం 12 నెలలు „ 3-00
కంపెనీలు పెండరు కొరకు నోటీసులు „ 6-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు „ 4-00

సంపుటి: 2 సంచిక: 26 ★ సికిందరాబాద్, 28-10-1961 శనివారం ★ 4 పేజీలు. 7 నయాపైసలు

ఏలూరు సమీపగ్రామంలో దౌర్జన్య మూకపై పోలీసు కాల్పులు

ఇద్దరి మరణం, ముగ్గురికి తీవ్ర గాయాలు

రెండు వర్గాలమధ్య భూమి తగాదా హింసాచర్యలకు దారితీసిన సంఘటన

ఏలూరు, అక్టోబరు 27

పశ్చిమ గోదావరి జిల్లా జాలిపూడి గ్రామంలో దౌరన్య చర్యలకు దిగిన గుంపుపై పోలీసులు నిన్న రాత్రి కాల్పులు జరపగా ఇద్దరు మరణించటం, మరి ముగ్గురు తీవ్రంగా గాయపడటం జరిగినట్టు తెలిసినది.

ఆ గ్రామం ఏలూరుకు మూడు మైళ్ళ దూరంలో ఉన్నది.

గాయపడిన వారిని జిల్లా ఆస్పత్రిలో చేర్చు కొన్నారు.

ఇద్దరు పోలీసులు ఇటుక బెడ్డలు తగిలి గాయపడ్డట్లు తెలుస్తున్నది.

పోలీసు కేంద్ర కార్యాలయానికి తెలిసిన సమాచారాన్నిబట్టి గ్రామంలోని రెండు వ్యతిరేక వర్గాలమధ్య కొట్లాట ప్రారంభమై దౌర్జన్య దృశ్యాలకు దిగాయని తెలుస్తున్నది. ఈ రెండు వర్గాల మధ్య ఏదో భూమి వివాదాన్ని పురస్కరించుకొని కొంత కాలంగా ఉద్రిక్తత నెలకొని ఉన్నట్టు, అది చివరకు ఈ రూపుగా బయట పడినట్టు తెలుస్తున్నది. ఏదైనా అల్లరి జరగ వచ్చునని అనుమానించి అధికారులు కొంత కాలం క్రితమే ఆ ఊళ్ళో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

తొలి వార్తలందు బట్టి ఒక వర్గానికి చెందినవారు స్థానిక పంచాయతీ కార్యాలయానికి నిప్పంటించి దాడిచేశారు. గోలవిని పోలీసులు అటోటికి పరుగెత్తారు. అప్పుడు రెచ్చిపోయి ఉన్న గుంపు పోలీసులపై తిరగబడింది, బల్లెములు, ఇటుక బెడ్డలు విచ్చలవిడిగా ఉపయోగించటం జరిగినది.

పరిస్థితి చేయిదాటిపోతున్నదని గ్రహించి పోలీసులు నాలుగు రౌండ్లు (గుండ్లు) కాల్చారు. దానితో ఇద్దరు అక్కడికక్కడే చనిపోయారు. మరి ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ఇద్దరు పోలీసులకు ఇటుక బెడ్డల దెబ్బలు తగిలినవి.

సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్, పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్ నిన్న రాత్రి ఆ గ్రామాన్ని సందర్శించారు. —పి టి ఐ

అపత్రమయంలో ఆదుకొన్నపాము

పాట్నా, అక్టోబర్ 27

ఇటీవల బీహార్ రాష్ట్రంలో సంభవించిన వరదలలో ఒక వ్యక్తి పాము తోక పట్టుకొని తన ప్రాణాలను కాపాడుకొన్నాడు.

నమ్మశక్యంగానంత ఈ విచిత్ర సంఘటనను బీహార్ రాష్ట్ర యువజన సంఘం సంఘం అధ్యక్షుడు శ్రీ జె. ఎన్ చౌబే వివరించారు.

మాంఘీర్ జిల్లాలోని నాదియామా గ్రామానికి చెందిన జుగల్ ముషార్ అనే వ్యక్తి వరదలలో కొట్టుకొని పోతూ ఒక చెట్టుమాను నుంచి వేలాడు తున్న పెద్ద పాముతోక పట్టుకొని తన ప్రాణాలను దక్కించు కొన్నాడు.

పాముతోక ఆధారంగా చెట్టుపై తేలిన ఆ వ్యక్తి, అది తాడు అని భావించి వేళ్లాడాడు. ఆ గ్రామంలోనే వరదలకు 83 మంది దుర్మరణం పాలైనారు (పి. టి. ఐ.)

తీవ్రవాదంతో చర్చలకు గుప్త ఢిల్లీ ప్రయాణం

లక్నో, అక్టోబర్ 27

అటీగర్ తనిఖీ ప్రాంతాలలో మత కలహాలు గురించి దేశ వ్యవహారాల మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రితో చర్చలు జరపటానికి గాను ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సి. బి. గుప్త నేడు ఢిల్లీ వెళ్ళారు.

మత కల్లోలాలపై విచారణ జరపటానికి కమిషన్‌ను నియమిస్తారా అని విలేకరులు అడగగా ఆయన కేంద్రంతో సంప్రదించినదే ఏమీ చెప్పలేం అన్నారు.

ఆయన వెళ్ళక ముందు మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేశారు. ఇటీవల అల్లర్లపై మంత్రివర్గం నాలుగు గంటలు చర్చలు జరిపినది.

హైదరాబాద్‌కు రాత్రి విమాన టపాసర్వీసు

కేంద్ర రవాణా సలహామండలి సమావేశంలో అభ్యర్థన

హైదరాబాద్, అక్టోబర్ 27

నాగపూర్, హైదరాబాద్, బెంగుళూర్, త్రివేండ్రం మధ్య రాత్రివిమాన టపా వర్తింపును ప్రారంభించాలని ఆంధ్రప్రదేశ్ ప్రతినిధుత్వం సూచించినది.

ఢిల్లీలో నిన్నటితో ముగిసిన కేంద్ర రవాణా సలహామండలి సమావేశంలో ఈ సూచన చేశారు.

మండలిలో పాల్గొన్న రాష్ట్రరవాణా మంత్రి శ్రీ వి. బి. వి సుబ్బారామారావు నేడు ఢిల్లీ నుంచి తిరిగి వచ్చిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ సమావేశంలో పరిశీలనకు వచ్చిన మరో ముఖ్యమైన విషయం ప్రతిపత్తి రవాణా సంస్థలపై అదాయ పన్ను వసూలు అని ఆయన వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రవాణా సంస్థ గత సంవత్సరం 53 లక్షల లాభాన్ని సంపాదించినది. దానిలో నుంచి 34 లక్షలు ఆదాయం పన్ను క్రింద చెల్లించినది. మరో 20 లక్షలు పెట్టుబడిపై వడ్డీక్రింద చెల్లించినది. ఫలితంగా కార్పొరేషన్‌కు లక్ష రూపాయలు నష్టంవచ్చినది.

అందువల్ల కొంతకాలం, అంటే వచ్చే పాటు ఆదాయ పన్ను మినహాయించటమో, లేదా ఈ నష్టాన్ని భర్తీచేసుకోవటానికి ఏదోమార్గాన్ని సూచించటమో చేయాలని కోరారట. ఈ నష్టాలను ఎలాగైనా చేసుకోవచ్చో పరిశీలించటానికి ఒక కమిటీని నియమించాలని మండలి విజ్ఞప్తి చేసినది.

పుదుచ్చేరి పురపాలక సంఘ ఎన్నికలలో కాంగ్రెస్‌కు మెజారిటీ

పుదుచ్చేరి అక్టోబర్ 27

నేడు జరిగిన పుదుచ్చేరి పురపాలక సంఘ ఎన్నికలలో కాంగ్రెస్‌కు మెజారిటీ లభించింది. గత ఎన్నికలలో కమ్యూనిస్టులు అంద దండలన్న పీపుల్స్ ఫ్రంట్‌కు మెజారిటీ లభించింది.

కాగా కేవలం ఒంటు చెరి పురపాలక సంఘ ఎన్నికలలో కూడా కాంగ్రెస్‌కు మెజారిటీ లభించింది.

పుదుచ్చేరి ప్రాంతంలో 8 నియోజక వర్గాలున్నాయి 103 స్థానాలకు ఎన్నికలు జరిగాయి.

చర్చలు కొనసాగించటానికి షోంబే షరతులు

కాంగో కేంద్ర ప్రభుత్వ ప్రధానికి లేఖ

ఎలిజబెత్‌విల్, అక్టోబరు 27

కటాంగా, కాంగో సంబంధాల గురించి కాంగో కేంద్ర ప్రభుత్వంతో చర్చలు కొనసాగించటానికి కటాంగా అధ్యక్షుడు షోంబే మూడు షరతులు పెట్టారు.

కాంగో ప్రధాని సిరిల్ అడౌలాకు వ్రాసిన లేఖలో ఆ మూడు షరతులు ఇవి:

1. కటాంగాకు వ్యతిరేకంగా కేసియాలియాలో జరిగిన దుష్ప్రచారాన్ని ఆపివేస్తామని చెప్పటం

2. కేంద్ర మంత్రులు ఎన్నికలపై సమావేశం మంత్రి జోసెఫ్ కసాంబా, మరియు మంత్రి జనిన్ లొంబాలో కటాంగా వచ్చి చెప్పిన పూర్తిస్థాయి ప్రసంగాలను విరమించటం.

3. కేంద్రప్రభుత్వం నేరలను కటాంగా పరిశీలనకు పంపి, ఉపసంహరించుకోవటం.

ఈ షరతులు కటాంగాలోని సమస్త పార్టీలకు నిర్మాణ పార్టీకి నిర్మాణ పార్టీకి కాయారు న్యూ లియోపాల్డ్ విల్లెలు తీసుకొని వెళ్ళారు. ఆ లేఖలో పేర్కొన్న షరతులను పూర్తిచేయటానికి ప్రధాని అడౌలా స్వయంగా జోక్యం చేసుకోవాలని కోరారు.

రవాణా అభివృద్ధిమండలి సమావేశాన్ని గత బుధవారంనాడు న్యూఢిల్లీలో కేంద్ర రవాణామంత్రి డాక్టర్ పి. సుబ్బరాయన్ ప్రారంభించినప్పటి దృశ్యం.

లక్నో యూనివర్సిటీ విద్యార్థులపై లాఠీచార్జి

నిషేధాజ్ఞలను ఉల్లంఘించి ఊరేగింపు తీసిన ఫలితం

లక్నో, అక్టోబరు 27

నగరంలో అమలులోవున్న నిషేధాజ్ఞలను ఉల్లంఘించి ఊరేగింపు చేసిన లక్నో యూనివర్సిటీ విద్యార్థులపై ఈరోజు మధ్యాహ్నం పోలీసులు లాఠీప్రయోగం చేశారు.

కొంత మంది విద్యార్థులు గాయపడ్డట్లు తెలుస్తున్నది.

అలీగఢ్ యూనివర్సిటీ సంఘటనలను గోరంతవి కొండంతవి చేసి వ్రాసిన కథనాలను యూనివర్సిటీ ఆవరణలో నుంచి పెట్టిన వేరనికి కొన్నిరోజుల క్రితం అరెస్టు వారంట్ జారీచేయబడిన లక్నో యూనివర్సిటీ విద్యార్థి ఎకాశ్ నారాయణ్ అవస్థిని పోలీసులు నేడు అరెస్టు చేశారు.

తానే స్వయంగా అరెస్టుకావటానికి కావటానికి శ్రీ అవస్థి కోరుకు వెళ్తున్నారట. అప్పుడు అనేకమంది విద్యార్థులు ఆయన వెనుక బయల్దేరారు. ఆకాశ పూరిగింపు స్వరూపంలోనిది మజీ లిడ్డిపెట్టి పూరేగింపును మేజిస్ట్రేట్ నాయకత్వంలో పోలీసులు ఆపివేశారు. విద్యార్థులు చెదిరి పోవటానికి విముఖత చూపటంతో చేతులు చేతులు కలిసి చివరకు పోలీసులు లాఠీచార్జి చేయవలసి వచ్చినది. అనేకమంది విద్యార్థులు గాయపడ్డారు. తర్వాత విద్యార్థులు యూనివర్సిటీ ఆవరణలోకి వెళ్ళి ఒక సభజరిపారు.

నగరంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు కట్టుదిట్టాలు చేశారు.

ఇద్దరు విద్యార్థులకు గాయాలు తగిలాయని వారికి బలరాంపూర్ ఆసుపత్రిలో ఎదమ చికిత్స చేశారని కొంతమంది పోలీసులకుకూడా గాయాలు తగిలాయని జిల్లా న్యాయాధికారి ఒక ప్రకటన చేశారు.

గాంధీ స్మారక ఆసుపత్రిలో 9 మంది విద్యార్థులకూ, కాలింగ్ కళాశాల ఆసుపత్రిలో 6 మందికి బలరాంపూర్ ఆసుపత్రిలో ఇద్దరికి చికిత్స చేశారని లక్నో విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎ. పి. రావ్ ప్రకటించారు.

కమ్యూనిస్టు మహాసభకు వోరోషిలోవ్ క్షమాపణ

పార్టీ వ్యతిరేక వర్గంలో చేరినట్టు ఒప్పుకోలు

మాస్కో, అక్టోబర్ 27

కమ్యూనిస్టుపార్టీ వ్యతిరేక వర్గంతో సంబంధం పెట్టుకొన్నందుకు మాజీ అధ్యక్షుడు క్లిమెంట్ వోరోషిలోవ్ లిఖిత పూర్వకంగా కమ్యూనిస్టు పార్టీ మహాసభకు క్షమాపణలు చెప్పుకున్నారు —రాయిటర్

కాశ్మీర్ బాలికను పెంచుకోవాలని నెహ్రూ సరదా

మీరట్, అక్టోబర్ 27

తలిదండ్రులు ఆ గీకరించే ఎడిలో తాను పెంచుకోవాలని ఆసక్తిగల్గిన విద్యాలయ యువజనోత్సవాలలో పాల్గొనే నిమిత్తం ఢిల్లీకి వచ్చిన ఒక కాశ్మీర్ బాలిక ఆర్థికంతో పండిత నెహ్రూ అన్నారు.

యువజనోత్సవాలకు వచ్చిన వారిలో ఒకరుగా ఉన్నదనుకుంటే అని నెహ్రూ వ్యక్తపరిచిన కోరికను ఇలా అన్నారు. అని పండిత నెహ్రూ కు మీరి అని తారేమో అనే తలిదండ్రులు వ్రాశారు.

"నీవు నాకు కూతురైతే బాగుండేదని తలిదండ్రులు అగీకరిస్తారా" అని ప్రశ్నించారు నెహ్రూ వర్తకులను. "నాకు తెలియదు" అని ఆ బాలిక చిన్నపిల్లలా అన్నదట.

మర్మా గ్రామంలో ప్రశాంతత

పాట్నా, అక్టోబరు 27

నిన్న పోలీసులపై ఆదివాసుల దాడి జరిగిన మర్మా గ్రామంలో పరిస్థితి నేడు ప్రశాంతంగానే ఉన్నట్లు బీహార్ ప్రభుత్వం నేడు ప్రకటించినది.

నేడేమాస్టర్ తారాసింగ్ ఢిల్లీ రాక

అమృత్‌సర్ అక్టోబర్ 27

అకాలీదళకుడు మాస్టర్ తారాసింగ్ రేపే మానంలో ఢిల్లీ వెళ్తారు.

అణ్వాస్త్ర పరీక్షలను రష్యా ఆపబోదు

—క్రుశ్చేవ్

మాస్కో, అక్టోబరు 27

అణ్వాస్త్ర పరీక్షలను నిలిపివేయమని వివిధ దేశాలు చేసిన విజ్ఞప్తిని సోవియట్ ప్రధాని క్రుశ్చేవ్ తిరస్కరించినట్లు సోవియట్ టెలిపిజన్ నేడు ప్రకటించింది.

మన అధ్యక్షులు ఎన్నికుమా జరాను ప్రధాని ఇకెడా ఎయిసాకు రాజా హెచ్ కెనెడీ, బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ మాక్మిలన్ కలిసి ఆ విధంగా విజ్ఞప్తి చేసినా క్రుశ్చేవ్ తిరస్కరించినట్లు ఆ వర్తలో అన్నారు.

జ్ఞానపరిశోధన ఒకటి ఇక నేమకోటానికి ఎక్కువ రాజ్యాలు నిరాకరించినందువల్ల తూర్పు జర్మనీలో ప్రత్యేక శాంతి ఒడంబడికకు చేసుకోవాలని రష్యాకు చెప్తున్నట్టు తెలిసినందువల్ల యీ పరిణామం కొంత పాలు ఉన్నట్టు క్రుశ్చేవ్ అన్నారు.

పంచార్థ విధాయకానికి పై ఒప్పందం కుదిరితే ఎడిలో అణ్వాస్త్రాలను విసిరేయటం వంటివి పై అణ్వస్త్ర పరీక్షలను నిలిపివేయాలనే ఆశను అన్నారు.

సమతికి రాజ్యాల తీరా వచ్చి ఆమోదించిన నిమ్నత రాత్రి దేశంపై దుష్ప్రచారం జరుగుతున్నట్లు కూడా దోష పరిశీలనలు జరుగుతున్నాయి.

ఘనుడు కొరకు దేశ తీర్మానానికి ప్రాముఖ్యం ఇవ్వాలని కూడా దేశం కోరింది

క్రుశ్చేవ్ నివేదికలపై చర్చలు సమాప్తి

మాస్కో, అక్టోబర్ 27

శ్రీ క్రుశ్చేవ్ సమర్పించిన రెండు నివేదికలపై కమ్యూనిస్టుపార్టీ మహాసభలో నేడు చర్చలు పూర్తయ్యాయి శ్రీ క్రుశ్చేవ్ నేడు ముగింపు ప్రసంగించారు

—పి టి ఐ.

న్యూయార్క్ పత్తి

న్యూయార్క్, అక్టోబర్ 27

ప్రారంభం	34.70
ముగింపుధర	34.73

టాగూర్ శతజయంతి ప్రత్యేక బహుమతి

ఆంధ్రులితోసహా నలుగురికి కలిసి లభ్యం

న్యూఢిల్లీ, అక్టోబర్ 27

టాగూర్ శత జయంత్యుత్సవం సందర్భంగా సాహిత్య అకాడమీ ఇవ్వదలచిన ప్రత్యేక బహుమతికి ఈ యేడు పిలక్షన్ కమిటీ నలుగు పేరును నేడు ప్రకటించినది.

బహుమతి పొందినవారి పేర్లు ఇవి: ప్రకాశ్ కుమార్ ముఖర్జీ, ఇలీన్ మిత్రా దేవ్ (బెంగాలీ), డాక్టర్ హజారీ ప్రసాద్ ద్వివేది (యు పి), ఆకెరాతి చలమయ్య (ఆంధ్ర)

డాక్టర్ రాధాకృష్ణన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఆకాడమీకి అవసరమైతే బహుమతిని ఇవ్వగలమని ఇంటర్నేషనల్ అధికారులు ఇవ్వదలిచిన విధంగా రాష్ట్రాలలో ఆకాడమీ సభ్యులు నిపుణులు సమావేశమై ఈ ఉత్తమ గ్రంథాన్ని ఎన్నుకోవటం జరిగినది.

ఈ బహుమతి మొత్తం 10 వేల రూపాయలు టాగూర్ జీవితాన్ని రచనలను దృష్టిలో ఉంచుకొని అర్థం చేసుకోటానికి దోహదంపోయే రచన చేసిన వ్యక్తికి ఈ బహుమతిని ఇవ్వాలని నిర్ణయించారు.

గవర్నర్ల ఇష్టాగోష్ఠి సమావేశం

న్యూఢిల్లీ, అక్టోబర్ 27

గవర్నర్ల ద్విదిన సమావేశంలో పరిశీలనకు వచ్చే వివిధ అంశాలపై రాష్ట్రాల గవర్నరు నేడు ఇష్టాగోష్ఠి జరిపారు.

గవర్నరు అధికారాలు, ప్రభుత్వాల ముఖ్యమంత్రులతో గవర్నర్ల సంబంధాలు మొదలగు విషయాలపై నేడు రెండుగంటలు చర్చ జరిగినది.

అంధకారమే ఉండకి గుంటూరు, క్రిష్ణా, తూర్పు, పశ్చిమ పశ్చిమ గోదావరి జిల్లాలలో ఆదుపక పద్ధతులలో కొనాకు పడుపుచేయుటకు తప్పక. పిగరెట్లకు తయారుచేసే పిమిత్తం పశ్చిమగా కొనాకు పేడిమూలంగా పడుపుచేయుటకే కర్మాగారములు పేంగాలీ ఈ జిల్లాలు తుంగభద్రలో చెప్పుకొని గుర్తించబడియున్నవి. గుంటూరు, నూజ్వీడు ప్రధాన స్థానం. ఇప్పుడే పశ్చిమగా పిగరెట్ కొనాకుల పిగుపుడ పిమిత్తం, యునైటెడ్ కింగ్డమ్ రష్యా మరియు తదితర దేశములు కొనియున్నవి.

పొగాకు గాదా...5

చేనేత సంఘంపై దర్యాప్తు నిలుపుదల

రిట్ దరఖాస్తుపై హైకోర్టు తాత్కాలిక ఉత్తర్వు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు అక్టోబరు 27

ఆంధ్ర చేనేత పారిశ్రామికుల సహకార సంఘం వ్యవహారాలపై దర్యాప్తు జరిపే నిమిత్తం శ్రీ టి. శేషాచారిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వుపై స్టోన్‌హౌస్ పేట నేత పారిశ్రామికుల సహకార ఉత్పత్తి, విక్రయ సంఘం దాఖలు చేసిన రిట్ దరఖాస్తును రాష్ట్ర హైకోర్టు, న్యాయమూర్తి శ్రీ యమ్, శేషాచలపతి విచారణ నిమిత్తం స్వీకరించారు.

విచారణ కార్యకలాపాలను తాత్కాలికంగా నిలుపుదల చేస్తూ న్యాయమూర్తి ఉత్తర్వు జారీ చేశారు.

దరఖాస్తులో పేర్కొన్న వాస్తవ వాస్తవాలను ఈ నెల 16వ తేదీనాటి గజట్‌లో ప్రచురితమైనది.

గత ఆగస్టు 23 నాటి తొలి ప్రకటనలో ఆంధ్ర హైదరాబాద్ చేనేత సహకార సంఘం వ్యవహారాల దర్యాప్తు విచారణ సంఘాన్ని నియమించాలని సంకల్పించినట్లు పేర్కొనటం జరిగినదనీ, కాని ప్రస్తుత ఉత్తర్వు ప్రకారం ఆంధ్ర సంఘం నుంచి వ్యత్యేక నివేదికలు వెలువరించటం జరిగినదని దరఖాస్తు దాఖలు వాదించారు.

దరఖాస్తు దాఖలు చేసిన శ్రీ కె. శ్రీనివాస మూర్తి, శ్రీ దెబవాత్ కృష్ణారెడ్డి వాదించారు.

కాంగ్రెస్ అధ్యక్షుని బెంగాల్, బీహార్ రాష్ట్రాల పర్యటన

న్యూఢిల్లీ, అక్టోబర్ 27

కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సంజీవ రెడ్డి నేడు పశ్చిమ బెంగాల్‌లోని పురులియాకు ప్రయాణమైనారు.

శ్రీ రెడ్డి పురులియాలో అక్టోబరు 28, 29 తేదీలలో రాష్ట్ర కాంగ్రెస్ రాజకీయ కార్యకర్తల సమ్మేళనంలో ప్రసంగిస్తారు.

ఆతర్వాత శ్రీ రెడ్డి మూడు రోజులపాటు బీహార్ మధ్య ప్రాంతాలలో పర్యటిస్తారు.

నవంబర్ 2 నాటికి ఆయన తిరిగి వస్తారు.

కేరళలో కాంగ్రెస్ పి.యస్.పి. సహకారం

కొనసాగటం అవసరమని ముఖ్యమంత్రి శ్రీ థానుపిళ్ళై ప్రకటన

హైదరాబాద్, అక్టోబర్ 27

పి. యస్. పి కాంగ్రెస్ పార్టీల మధ్య సహకారానికి నాస్తి చెప్పవలసినంతగా తమ రాష్ట్రంలో పరిస్థితులు మార్పు చెందలేదని కేరళ ముఖ్యమంత్రి శ్రీ పట్టంథాను పిళ్ళై నేడిక్కడ ప్రకటించారు.

కేరళనుంచి ఇక్కడి వార్తా రచయితలు కానున్న దక్షిణ రాష్ట్రాల విద్యామంత్రుల సమావేశంలో పాల్గొనే నిమిత్తం ఇక్కడికి వచ్చిన శ్రీ పిళ్ళై విలేకరులతో మాట్లాడుతూ పైవిధంగా అన్నారు.

కొంతమంది కాంగ్రెస్ నాయకులు ఏమన్నప్పటికీ పి. యస్ పి కాంగ్రెస్ పార్టీల మధ్య సహకారానికి నస్తి చెప్పాలని కోరుకోవటం తగదని తాను భావిస్తున్నట్టు శ్రీ థాను పిళ్ళై వివరించారు.

కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలని వచ్చిన పరిస్థితి కాంగ్రెస్, పి యస్. పి సమిష్టి ఎన్నికలు మళ్ళీ వస్తే రాష్ట్ర స్థాపన గత 20 నెలల కాలంగా ప్రభుత్వ పరిపాలన మొదలైన పదవులన్నీ కలతమేనని ఆయన అన్నారు.

ప్రత్యేకంగా క్లిష్ట పరిస్థితిలో ఉన్నతమైన పదవులకి నేను వయలాలి తాను కాంక్షించటం ఆయన అన్నారు. కమ్యూనిస్టులు ఘోరమైన అధికారాన్ని అక్రమించారనీ తనకు సాధ్యమయ్యే కేసులో వారు తిరిగి అధికారంలోకి రాకుండా నివారించాలని కాంక్షిస్తున్నానని ఆయన అన్నారు. తాను అధికారం స్థానంలో ఉండటంకంటే లక్ష్యం అదేనని ఆయన అన్నారు.

కమ్యూనిస్టులకు కానూన్ పట్ల గౌరవం లేదనీ, వారి విధానాలవల్లనే వారి ప్రభుత్వం తనకు నమ్మకం కాలేదనీ, వారిని అధికారం నుంచి తొలగించటానికి తాను చేతనైనంత వరకు కృషిచేశానని ఆయన అన్నారు.

కానున్న సాధారణ ఎన్నికలలో పి. యస్. పి. వాలుగు వాస్తవమే తక్కిన స్థానాలకు పోటీ చేస్తుందనీ, మిగిలిన 14 స్థానాలకు కాంగ్రెస్ పోటీ చేయగలదని భావిస్తున్నానని అతి జరిగిన ఏర్పాటని ఆయన అన్నారు.

ఈ ఎన్నికలలో కాంగ్రెస్ పి.యస్.పి. అభ్యర్థులు పరస్పరం పోటీపడకుండా అవగాహనగా అని పిళ్ళై అన్నారు. —(పి. టి. ఐ)

పంచాంగం

శనివారం
28-10-1961

శ్రీప్రభవనామ సంవత్సర ఆశ్వయుజ బహుళ పంచమి రాత్రి 10-4 వరకు, మృగశిర పగలు 12-31 వరకు వర్జ్యం రాత్రి 9-28 మొదలు 11-10 వరకు.

వ్యాపారములకు:- వెండి బంగారాలు నిలకడ. ప్రతి నూలు నిలకడ. నూనె దినుసులు తేజీ. మిర్చి తేజీ. ధాన్యాలు అన్నాలు నిలకడ

రైతులకు:- కోతలకు, ధాన్యాలు పశువులు కొనుటకు మంచిది. దున్నుటకు, పశువు పెట్టుటకు మంచిదికాదు

మంచిచెడులు:- వివాహాలకు, గృహారంభాలకు యంత్రములు కొనుటకు, అమ్ముటకు, కోర్టు వ్యవహారాలకు రాజకీయాలకు సాహసకార్యాలకు, అధికారి సహాయము పొందుటకు, మంచిది నిందలు, గాయాలు తగుట మరణాగ్రత వచ్చింది.

అదృష్ట సంఖ్యలు:- 1-4-8

ఆంధ్రభూమి

శనివారం, అక్టోబరు 28, 1961

అమ్మకం పన్ను రభస

'అమ్మకం పన్ను' అనే కల్ప వృక్షాన్ని మొట్ట మొదట తీసుకువచ్చి ప్రభుత్వపు ఖజానా గదిలో నెలకొల్పిన చతురమతి శ్రీమాన్ చక్రవర్తి రాజగోపాలాచారి. 1937లో ఆయన ఉమ్మడి మద్రాసు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మద్య నిషేధ శాసనార్థం అమ్మకం పన్ను ఆయన కనిపెట్టారు.

తరువాత అది అనేక పరిణామాలు చెంది నేటి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలకది తరగని నిధిగా ఉపయోగపడుతున్నది. ఇటీవలనే రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తెచ్చిన అమ్మకం పన్ను చట్టం సవరణకు నిరసనగా మొన్న 26 వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా వర్తక వాణిజ్య సంఘాలవారు హర్తాల్ జరిపి, సవరణ ప్రతిఘటనలో తమ సంపూర్ణ ఐకమత్యాన్ని రుజువు చేశారు. కొత్త సవరణవల్ల వర్తకులకు కలిగే నిజమైన బాధ ఏదో కొంత ఉంటేగాని అంత సంపూర్ణమయిన, విజయవంతమైన హర్తాల్ సాధ్యమయేదికాదు.

రెండేళ్ల క్రితం యించుమించు యిదే సవరణను అప్పటిఆర్థికమంత్రి శ్రీ గోపాల రెడ్డిగారు ప్రవేశపెట్టడానికి ప్రయత్నించి, వర్తక సంఘాలు ఫిర్యాదు చేసుకోగా అప్పటికి విరమించారు. దాదాపు అదే శాసనం నేటి ప్రభుత్వం అమలులోకి తెచ్చిందట.

కడచిన ఆగస్టులో ఉభయ శాసన సభలలోనూ ప్రభుత్వం యీ సవరణను ప్రవేశపెట్టి ఆమోదింపచేసింది. మొన్న విజయవాడలో జరిగిన బహిరంగ సభలో, కమ్యూనిస్టు నాయకుడు శ్రీ సుందరయ్యగారు ప్రసంగిస్తూ, సవరణ చట్టంగా రూపొందుతున్నప్పుడు ప్రతి పక్షాలవారు ప్రమత్తంగా ఉన్న మాట వాస్తవమేనని అంగీకరించారు. శ్రీ సుందరయ్యగారు అమ్మకం పన్ను సలహా సంఘంలో సభ్యులట. సవరణలోని అంశాలు వర్తకులు వచ్చినపుడు, వాటిని సంఘ సభ్యులు ప్రతిఘటించారట మరి బిల్లు చట్టంగా రూపొందుతున్నప్పుడు ప్రతిపక్షాలు ఏల ప్రతిఘటించలేదు?

ఆదాయపు పన్ను, అమ్మకం పన్ను, యీ రెండింటి వసూలు విషయంలోనూ, అటు ప్రభుత్వానికీ, యిటు పన్ను చెల్లించే వారికీ ఉభయులకూ అసంతృప్తి ఉండడం సహజం అనివార్యం. నిర్దాక్షిణ్యంగా ఉండకపోతే పన్నుల ఎగవేత అధికం అవుతుందని ప్రభుత్వం భయం. అతుగడుక్కీ ప్రభుత్వపు జులుమ్ ఎక్కువై, మోపెడు రూల్సు పెట్టి అధికారుల ద్వారా వేధిస్తుంటే అసలు వ్యాపారం సాగడమే కష్టం అని వర్తకసంఘాల వారి వాదన. ఉభయుల భయాల లోనూ కొంత నిజం ఉంది. ఇండియాలో ఏటేటా కోట్ల కొలదీ ఆదాయపు పన్ను ఎగవేయబడుతోంది అ సంగతి ప్రభుత్వానికి తెలిసికూడా నిస్సహాయంగా ఊరుకుంటున్నది. కాని అలా ప్రభుత్వానికి అతీతంగా వ్యవహరించేవారు సాధారణంగా పలుకుబడిగల్గిన కోటీశ్వరులయి వుంటారు చిన్నశ్రేణి వ్యాపారస్థులను ప్రభుత్వపు అధికారులు వేధిస్తారు.

ఏది ఏమైనా మొన్నటి అమ్మకం పన్ను సవరణ చట్టంలో అనవసరంగా వర్తకులను వేధించే అంశాలు చాలా ఉన్నాయి పన్ను మదింపు గడువు ఆరేళ్లు వెనక్కి పొడిగించడం, "క్యాజువల్ వర్తకులను చెక్‌పోస్టులవద్ద అటకాయించి అక్కడి ఉద్యోగులే పన్ను నిర్ణయించి వేయడం-యిది పీడనకరమైనదే సందేహం లేదు అన్నించబోతే అభ్యంతరకరమైనది ఉద్యోగుల నిర్ణయంపై అపీలు చేసుకునే హక్కు వర్తకులకు లేకుండా చేయడం.

ఎగ్జిక్యూటివ్ శాఖ అధికార దుర్వినియోగం చేస్తే, న్యాయ రక్షణకోసం 'జుడీషియల్' శాఖ ఉద్దేశింపబడింది. ప్రభుత్వపు చర్యపై అపీలు చేసుకునే హక్కు పౌరుడికి లేనినాడు అది ప్రజాస్వామ్యం అనిపించుకోదు నియంతృత్వం అవుతుంది.

వర్తక సంఘాలలో చెలరేగిన అసంతృప్తి కారణాలను ప్రభుత్వం పరిశీలించి, ఉభయులకూ ఆమోదయోగ్యమయిన పద్ధతిలో చట్టాన్ని సవరించడం అభిలషణీయం. పన్ను చెల్లించడాన్ని వాణిజ్య సంఘాలు ప్రతిఘటించడం లేదు. పన్నువసూలులో నాగరికమైన విధానాలను అవలంబించ వలసిందని కోరుతున్నారు.

ఇక్కడ వాణిజ్య సంఘాల కొక సూచన. ఇది ముఖ్యంగా పరిపాలనా సమస్య. వారు కోరుతున్నది విధానాలను మార్చమని, దానిని రాజకీయ సమస్యగా మార్చి, ప్రతిపక్షాల వారిని కూడగట్టుకుని ప్రచారం చేయడం అభిలషణీయంకాదు. ఎన్నికల ముహూర్తం సమీపిస్తున్నది గనక సంఘంలోని ప్రతి అసంతృప్తినీ తమ బుట్టాని కెత్తుకొని హాహాకారాలు చెయ్యడమే ప్రతిపక్షాలవారి ఆశయం. కాని తోడ్పాటుకు "నో-థాంక్సు" అని చెప్పి, వాణిజ్య సంఘాలవారు సరాసరి ప్రభుత్వంతోనే సంప్రదింపులు జరపడం సమంజసం. సమస్యలోకి ఒక్కసారి రాజకీయాలు ప్రవేశించాయంటే పరిష్కారం సంక్లిష్టం అవుతుంది.

నేపాల్‌లోదే ఎవరెస్టు శిఖరం

మంత్రి తులసీగిరి స్పష్టీకరణ

హాంకాంగ్ అక్టోబరు 27

ఎవరెస్టు శిఖరం నేపాల్‌లో అంతర్భాగమేనని నేపాలీ మంత్రి తులసీగిరి రాయిటర్ విలేకరి ఇంటర్వ్యూలో అడిగిన ప్రశ్నకు స్పష్టంగా జవాబిచ్చారు. చైనా-నేపాల్ మధ్య 500 మైళ్ళ హిమాలయా సరిహద్దు విషయమై జరిగిన ఒడంబడికలో దీని ప్రస్తావ్తి లేదు.

టర్కీ అధ్యక్షుడుగా తిరిగి గుర్సెల్

అంకారా, అక్టోబరు 26

గత సంవత్సరం మెండరెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన తిరుగుబాటుకు నాయకత్వం వహించిన జనరల్ కెమాల్ గుర్సెల్‌ను టర్కీ నూతన పార్లమెంటు నేడు అధ్యక్షుడుగా ఎన్నుకొన్నది.

రష్యా-చైనాల మధ్య విభేదాలు

ఆల్బేనియాను ప్రశంసిస్తూ చైనా పత్రికలలో వార్తలు

పెకింగ్, అక్టోబరు 27

ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంలో చీలిక వచ్చిందని చైనా అంగీకరించటానికి సిద్ధపడింది. గత 16 నెలల నుంచీ ఇదంతా ఒప్పిదిని చైనా బూకరిస్తున్నా, ఇప్పుడు యీ చీలిక వచ్చిందని అంగీకరించడానికి సిద్ధపడుతున్నారని ఇక్కడి దౌత్యవర్గాలలో అన్నారు.

బోలియట్ కమ్యూనిస్టు పార్టీకి, కృశ్చేవ్‌కు వ్యతిరేకంగా అల్బేనియాను తాను బలపరుస్తున్నట్లు, చైనా ప్రకటించడానికి సిద్ధంగా ఉన్నదని యీ వర్గాలలో అన్నారు.

అక్టోబరు 24న పెకింగ్ మేయరు శ్రీ పెంగ్‌చెన్, తదితరం చైనా ప్రతినిధులను మాస్కోలో వదిలేసి చైనా ప్రధాని చౌ-ఎన్-లాయ్ తిరిగి రావడాన్ని పెకింగ్ సాయంకాలం వర్తిక విన్న రాత్రి ప్రముఖంగా ప్రచురించింది.

అల్బేనియా లేబర్ పార్టీ నాయకత్వాన సోషలిజం నిర్మాణంలో అల్బేనియా విజయాలు సాధించిందంటూ, అల్బేనియా వారి క్రామిక వ్యవసాయ కార్మికుల చిత్రాలను ముందు పేజీలో ప్రచురించారు

అల్బేనియాపై రష్యా చేసిన ఆరోపణలన్నీ చైనాకు కూడా వర్తిస్తాయని త్వరలోనే చైనా రిష్యా వాయకులు అంగీకరించగలరని కొందరు దౌత్య ప్రతినిధులు తూర్పు యూరపియన్లతోసహా విశ్వసిస్తున్నారు.

చౌ పెకింగ్‌కు ఎందుకు తిరిగి వెళ్లింది విషయాలు తెలియవు మిగిలిన చైనా నాయకులు మాస్కో కాంగ్రెస్‌ను వదిలేసి వెనిన్ గ్రాడ్ సందర్శనకు ఎందుకు వెళ్లింది కారణాలు తెలియవు

కమ్యూనిజాన్ని పాదించే పోర్గిలో చైనా-రష్యాల మధ్య విభేదాలున్నాయనే వార్తలను చైనా అధికార ప్రసంగాలలోను, ప్రైవేటు సంభాషణలలోను నిరాకరిస్తున్నారు.

అయితే ఇవాళ వర్తికలలో ప్రచురించిన వార్తలపై, దౌత్య వర్గాలవారు మరో రకంగా అభిప్రాయపడుతున్నారు అధికార ప్రకటనకు పూర్వం యథార్థ పరిస్థితిని చైనా ప్రజలకు వివరించడానికు యీ వార్తలను ప్రచురించినట్లువారు ఉద్దేశపడుతున్నారు.

మరికొన్ని పట్టణాలలో వర్తకుల హర్తాళ్

రాజమండ్రిలో

(ఆంధ్రభూమి విలేకరి)

రాజమండ్రి అక్టోబరు 27

ఆంధ్రప్రదేశ్ వాణిజ్య మండలుల సమాఖ్యకార్యవర్గ సంఘం రాజమండ్రి వాణిజ్య మండలి ఆదేశానుసారంగా, యీ రోజున రాజమండ్రి త్యాసారం అంతా బంద్ చేయబడింది కిరాణా బట్టలు బంగారు, వెండి, అవరాలు, కిలపు, జనరల్ సోర్సు, కాఫీ హోటళ్ళు, సోడాదుకాణములు అన్నీ మూసివేయబడినవి. పాలవరక సంఘం వారి ఆదేశ ఫలితమా అంటూ పాల మందికి యీయిలో పాలుకూడ కరవైనాయి. వాణిజ్య మండలి అధ్యక్షులు శ్రీ దేవత రామమోహన రావు ఉపాధ్యక్షులు శ్రీ కొంతల తాతారావు, కార్యదర్శి శ్రీ శ్రీకాకుళపు సత్యనందంగారతో కలసి నగరమంతా తిరిగి అన్ని దుకాణాలూ బంద్ చేయించారు. ఇటీవల ఎప్పుడూ యింత సంపూర్ణ హర్తాళ్ జరుగలేదు దేవతవారి భవనం నుంచి ఒక పెద్ద ఊరేగింపు సవరణ చట్టం నిబంధనల నిరసిస్తూ నినాదాలిస్తూ ప్రధాన వీధిలో బయలుదేరింది

• • •

సంగారెడ్డి

సంగారెడ్డి, అక్టోబరు 27

ఆంధ్రప్రదేశ్ వాణిజ్య సంఘాల మండలుల సమాఖ్య ఆదేశానుసారము, సంగారెడ్డి వర్తక సంఘం సంపూర్ణహర్తాళ్ చేసినది అందువలన నగరములోని బట్టల, కిరాణా, కిట్లు దుకాణములు, హోటళ్లు మూసగాయల అంగిళ్ళు మూయబడినవి దినిపలన స్థానిక, పరిసర ప్రయాణీకులకు అత్యవసర వస్తువులు లభించనందున పలు ఇక్కట్లు కలిగినవి.

• • •

తాడేపల్లిగూడెం

తాడేపల్లిగూడెం, అక్టోబరు 27

అమ్మకపు పన్ను చట్టము సవరణకు నిరసనగా అక్టోబర్ 26న తాడేపల్లిగూడెం పెంటపాడు పరిసర గ్రామాల్లో వర్తకులు నిన్న "హర్తాళ్" జరిపినారు.

స్థానికముగా వర్తక సంఘము వారు సాయంకాలము నిరసన సభ ఏర్పాటు చేసినారు. చట్టము సవరణ గూర్చి వక్తలు వ్యాఖ్యానించారు. (స్వ. వి.)

• • •

పరంగలు

వరంగల్లులోని హోటళ్లు, కిట్టీదుకాణాలు, తదితర దుకాణాలను నిన్న హర్తాళ్ సందర్భంలో మూసివేశారు. (స్వ. వి.)

ఐక్యరాజ్య సమితి దినోత్సవం

గుంటూరు, అక్టోబరు 27

ఐక్యరాజ్య సమితి దినోత్సవాన్ని రోటరీ క్లబ్ వారు ఏర్పాటు చేశారు. డాక్టరు పి. హరిప్రసాద్ రావు అధ్యక్షత వహించారు.

గుంటూరు మెడికల్ కాలేజి వైస్ ప్రిన్సిపాల్ శ్రీ వి. రామచంద్రన్ మాట్లాడుతూ ప్రపంచ మానవజాతి ఆరోగ్యాభివృద్ధి సాధన విషయంలో ఐక్యరాజ్యసమితి వహిస్తున్న పాత్రను వివరించారు ఆరోగ్య సంబంధమైన విద్యను విరివిగా ప్రజలకు నేర్పించాలనీ, దాని ఫలితాలెన్నో గలవనీ అన్నారు.

రిటైర్డు ఎ.టి. విక్టోరియన్ మాట్లాడుతూ, మానవ హక్కుల సాధన సందర్భంలో ఐక్యరాజ్య సమితి చేస్తున్న కృషిని వివరించారు

శ్రీ పి. ఎ. నరసింహారావు ఐక్యరాజ్య సమితి అనుబంధ సంస్థలయిన ప్రపంచ బ్యాంక్, అంతర్జాతీయ ద్రవ్యనిధి - వాటి పనులను ఎలుకెలగా తాకుల ఆర్థికాభివృద్ధికి ఎంత దోహదంగలుగుతున్నదీ తెలియజేశారు. ప్రపంచ ఆరోగ్య సంస్థకై ఐక్యరాజ్యసమితి చేస్తున్న కృషిని స్పష్టీకరించారు.

శ్రీ పి. సుబ్బయ్యాలయరావు వందన సమర్పణ గావించారు (స్వ. వి.)

కాంగోకు ఐరిష్ దళాలు

డిసెంబరులో పంపనున్నట్లు

ప్రకటన

డబ్లిన్, అక్టోబరు 27

ప్రస్తుతం కాంగోలో ఉన్న ఐరిష్ సైన్యాలు తిరిగిరాగానే, డిసెంబరులో ఐరిష్ ప్రభుత్వం మరో కొత్తదళాన్ని పంపుతానని ప్రకటించింది

సమితి కోర్కెపై యీ సైన్యాలను పంపుతున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.

విమానాల దిగాలేసామగిని కాంగోకు పంపాలని సమితి కోర్కెను మా దాన ప్రభుత్వం అంగీకరించింది.

ప్రస్తుతం కాంగోలో 900 ఐరిష్ సైన్యాలున్నాయి

షోంబే నుంచి అదౌలాకు ప్రత్యేక సందేశం

సమితి ప్రతినిధి ఖియారీ చేరవేత

ఎలిజబెత్‌విల్, అక్టోబర్ 27

కటాంగా అధ్యక్షుడు షోంబే దగ్గరనుంచి కాంగో ప్రధాని అదౌలాకు సమితి ప్రతినిధి ఖియారీ ఒక సందేశం తీసుకొని బయలుదేరారు.

కాంగో కటాంగాల మధ్య కష్టమ్ము. ఆర్థిక సహకారమునకు సంబంధించి లోగడ షోంబే గారు పంపిన ప్రతిపాదనలకు అదౌలా ఇంతవరకు జవాబు పంపలేదు

కటాంగా అధ్యక్షుడు షోంబే ఇంకా లియోపాల్‌విల్ వెళ్లాడనే నమ్మకం ఖియారీకి ఉందని కటాంగాలోని సమితి ప్రతినిధి ఓబ్రీన్ అభిప్రాయపడుతున్నారు

కటాంగాలోని బ్రిటిష్ కెప్టెన్ బ్రౌన్

రొడీషియాచే పిలి

లిపిపర్, అక్టోబర్ 27

కటాంగాలో కిరాయి సైనికుడుగా వుంటున్న రిచర్డు బ్రౌన్‌ను బ్రిటిష్ పార్లమెంటు సభ్యులు సోదరుడు రొడీషియా నుంచి బహిష్కరిస్తూ ఎటువంటి ఉత్తర్వు చేసింది. ఈతనిని అక్టోబర్ 11 తేదీనే అవాంఛనీయ యాతి అనుగా రొడీషియా ప్రభుత్వం ప్రకటించింది కాని ఆధికారులు కటంబకుండా మెలగా విన్నట దినమే కటాంగా నరిహద్దుకు చేరుకున్నాడు.

సమితి సచివాలయం ప్రతిష్టంభన

తొలగించటానికి ఉథంట్ పథకం

న్యూయార్క్, అక్టోబరు 27

సమితి సచివాలయం విషయమై ఏర్పడిన ప్రతిష్టంభనను తొలగించేందుకు వచ్చే వారంలో క్రొత్త ప్రతిపాదనలు చేయనున్నట్లు బర్మా ప్రతినిధి ఉథంట్ అన్నాడు. సమితి కార్యదర్శిగా ఉథంట్ పేరును అమెరికా రష్యాలు ఆమోదించిన విషయం పాతికలు ఎరిగినదే.

తన పథకాన్ని ఆల్టిమేటంగా (తుది హెచ్చరికగా) భావించకూడదన్నాడు ఉథంట్.

ఈ ప్రతిష్టంభనను ఇదివరకే ఎన్నోదో తొలగించి ఉండాలసింది. ఆగర్భాన్నల మధ్య యీ వాదాంతంలోగా ఏకాభిప్రాయం కుదరకపోతే, తన పథకం సహాయకారి కాదన్నుసనీ అన్నారాయన.

విజయవాడ కాఫీ కిరాణాపర్తకుల సభ

విజయవాడ, అక్టోబరు 26

29 తేదీ సాయంత్రం గం. 3-00 లకు "విజయవాడ కాఫీ, రిటైలు కిరాణా అండ్ జనరల్ మర్చంట్సు అసోసియేషన్" ద్వితీయ వార్షికోత్సవము అంది ఏలిం చేంబర్ ఆఫ్ కామర్సు హాలులో జరుగుతుంది సభకు శ్రీ వచ్చిపులుమ వెంకటనుర్నారావు అధ్యక్షత వహిస్తారు శ్రీ బత్తు వెంకటేశ్వర్లు ప్రారంభిస్తారు

జనవాణి

మలేరియా డిపార్టుమెంటులో సర్వేలైన్సు వర్కర్సు ఇబ్బంది

ఆర్యా,

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము మలేరియా వ్యాధి నిర్మూలనసమిత్తం ప్రస్తుతము లో. పట్టణములలో గ్రామాదులలో సర్వేలైన్సు వర్కర్లను నియమించినది.

ఈసర్వేలైన్సు గుమాస్తాలాంబ్యులేటరీ నరోగివద్దనుంచి బ్లడ్‌స్మియర్ తీయువటి వాటిని పైకి పంపించి పరీక్షచేసి మూలిక్షలను మ్యూ, టిఫెనిల్ వ్యాసయిన లక్షణగల అభ్యర్థులకు 15 రోజులు శిక్షణయిచ్చి, ఆంధ్ర ప్రదేశ్ పల్లెలలో, పల్లెలలో వేసినముల యిచ్చి నియమించినది

ఈ సర్వేలైన్సు గుమాస్తాలాంబ్యులేటరీ శరీర ఉష్ణోగ్రతమారి, వేడి జలుబు, పెద్దము మొదలగునవి. మానవశాస్త్రానికి కాయమునకు సంబంధించును.

ప్రభుత్వం వారు నిర్ణయించిన ఈ మలేరియా నిర్మూలంది ప్రతి గృహమునకు తిరిగి 10 నెలల వయస్సు కలిగిన బాల బాలికలు నుంచి 90 సంవత్సరముల వృద్ధులకు కూడ ఈ మలేరియా బ్యాంబము కొమ్మక్వెన్ అను పెటలు మలేరియావ్యాధి వాటికి కాకుండ సామాన్య జ్వర పీడిత మానవులకు నిర్మూలనకు ఒకటో రెండు రూపాయలు పాకిదానికి ప్రతినెల ముదువు చెలిస్తూ ఉండాలి పాకి వాడు రెండురోజులకొకసారి వచ్చి శుభ్రం చేస్తాడు ఇన్ని కావాలంటూ ఒక్కడే దొడి ఉండడం. ఉన్నదెవ వచ్చిరోజూ శుభ్రం చేయకపోవడం వల్ల దుర్వాసన ఎర్పడి కలిరా వస్తుందే మో నని కూడా ప్రజలు భయపడుతుంటారు వున్నారు.

ఈ విషయంలో నగర పురపాలక సంఘంవారు సత్వర చర్యలు తీసుకుని అలుబువ్యాధుల ఉప్పుంచడంతో ప్రజలను కాపాడతారని ఆశిస్తున్నాను.

హైదరాబాద్, ఒక పౌరుడు

మలక్‌పేటలో దుర్భర ఆరోగ్య స్థితి

ఆర్యా

రాజధాని నగరమైన హైదరాబాదులో సామాన్య మానవునికి కనీస సౌకర్యాలు లేకపోవడం కొట్టవచ్చినట్లు ముఖ్యప్రదేశాల్లో ఇప్పు దొరకడం కష్టం దొరకినా అడ్డెలాద మరీ నికృష్టంగా ఉంది. మధ్య తరగతి వారు కిలకి పదేలలో ఉండకుండా అక్కడికి నగరానికి బహుదూరం ప్రదేశమైన 'మలక్‌పేట'లో ఏవాసం ఏర్పరచుకుంటున్నారు ఇన్నాళ్లదే చౌకొసంఇక్కడికి చేయకుండే ఇక్కడకూడా అదేలు నికృష్టంగా పెరిగాయి పాసీ అడెలుపెగిన సౌకర్యాలు ఉంటాయా అంటే. అనిమాత్రం శూన్యం.

నాలుగైదు కుటుంబాలకు అడెకుండే ఒక ఇంటిలో ఒక్క వాయిఖానా. ఒక న్నానాలగదీ తప్ప మరొకటి ఉండదు. ఆ ఒక్క వాయిఖానా కూడా ఎప్పుడూ శుభ్రం చేయదు. ఆ ఒక్క రికీ కావలసికి ఒకటో రెండు రూపాయలు పాకీ దానికి ప్రతినెల ముదువు చెలిస్తూ ఉండాలి పాకీవాడు రెండురోజులకొకసారి వచ్చి శుభ్రం చేస్తాడు ఇన్ని కావాలంటూ ఒక్కడే దొడి ఉండడం. ఉన్నదెవ వచ్చిరోజూ శుభ్రం చేయకపోవడం వల్ల దుర్వాసన ఎర్పడి కలిరా వస్తుందే మో నని కూడా ప్రజలు భయపడుతుంటారు వున్నారు.

మా కాలనీకి జరిగినదా? ఎప్పుడు రిపోరుపచ్చునసగ. పైవారు ఎంపిచినిరే, మేమపేయిచేతుమని, సర్వేలైన్సు వర్కర్సు ప్రజలకు చెప్పుచున్నారు.

ఈ కాలనీ క్వెన్‌స్టేబిల్ వారిని తదువరి, పెత్తముచ్చి పెళ్లిటు డాక్టర్లవద్దకు వెళితే ఈ పెత్తు విడగుడుకు 15 రూపాయల వరకు ఖర్చుపెటిన వారలుకూడ ఎలవు కలదు.

ఈ సర్వేలైన్సు వర్కర్సు, మరల తిరిగి, ఆదే యింటికివెళ్ళి కానుక్వెన్ వాడమని చెప్పిన, వారలమాట పెడచెవిని బెట్టుచున్నాడు. సర్వేలైన్సు వర్కర్సుకు నెలకు 40 బ్లడ్‌స్మియర్‌లు తీయమని పైవారు ఉత్తర్వు జారీచేయుచున్నారట. అలా బ్లడ్‌స్మియర్ రియక్టపోయిన, మీయప్ టి ఎ. లోనుంచి 10 రూపాయలు జీతంనుంచి మినహాయించబడునని పైఅధికారులు చెప్పుచున్నారు పలుబ్లడ్‌స్మియర్ యివ్వకుమారకు నిరాకరించినప్పుడు, సబార్డినేట్ ఏమి చేయనూ? జీతమమొత్తం 70 రూ.లు వర్కర్సుకు అయితే, ప్రభుత్వంపై నిప్పుంది. యిటువంటి, చర్యలు, తమక్రింద వారిపై తీసుకొని. ఈ విధముగా వారిని బాధించుట న్యాయసమ్మతముగా లేదని, సమ్ము లు. ప్రజలకు సంబంధించిన ఈ ముఖ్యవిషయంపై యింకా ఎలాగోధనలు జరిపి. యిటు ప్రజలకు, అటు సబార్డినేట్సుకు సరియైన న్యాయము చేకూర్చుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము మలేరియావ్యాధి నిర్మూలనకై సక్రమమైన చర్యలుతీసుకొనెదరని ఆశించుచున్నాను

రావిపాటి జగన్మోహనరావు,

వెలేశపురం.

నిజామాబాద్ బస్సుల ప్రయాణం

ఆర్యా.

నిజామాబాద్ వచ్చి వెళ్ళవలసిన రోడ్డు రవాణా సంస్థ బస్సులన్ని చాలా ఆలస్యమవడంవల్ల ప్రయాణీకులు కష్ట నష్టాలకు గురవుతున్నారు. ఈ అలస్యానికి కారణాన్ని విచారించగా కండక్టరు, డ్రయివర్లు తక్కువగా ఉన్నట్లు తెలిసినది నిజామాబాద్ బస్సు ప్రయాణీకుల సంఘ కార్యనిర్వాహకులు గడ బాలామంది కండక్టర్లు డ్రయివర్లు అక్రమ ఎగవత్తనకు వారికి లొంగిందారు. వాడుపోగా మిగిలిన వారు శెలవులు పెడుతున్నారని ఆ శెలవుకూడా ముందర దరఖాస్తు పెటకుండా తదువాత డాక్టర్ సర్టిఫికెట్లు సమర్పిస్తున్నారని తెలుస్తున్నది.

ఈ విషయంలో రోడ్డు రవాణా సంస్థ అధికారులు కఠిన తీసుకొని ప్రయాణీకుల ఇక్కట్లు తొలగిస్తారని ఆశిస్తున్నారు.

నిజామాబాద్ ఒక విలేకరి

ఒకేశాఖ ఆధీనంలో మైనర్ ఇరిగేషన్

కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ పాటిల్ సూచన

న్యూఢిల్లీ, అక్టోబర్ 27

వివిధ రాష్ట్రాలలో చిన్న నీటి వనరుల అభివృద్ధి సమస్యలు చూచే పని ప్రత్యేకంగా ఒక శాఖ అధీనంలో వుండదగునని ఇప్పటివలె వ్యవసాయం రెవిన్యూ ఇరిగేషన్, ప్లానింగ్ మున్నగు వాలు శాఖలలో వుండటం మంచిది కాదని కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ పాటిల్ సూచించారు

ఇది నీటి వనరుల నిర్మాణాభివృద్ధి కార్యక్రమాలు చురుకుగా, ఉత్సాహంగా, త్వరగా నిర్వహించటకు తోడ్పడుతుందన్నారు.

ఇండియాలో సాగునీటి సౌకర్యాల అభివృద్ధి సమస్యలు పరిశీలించేందుకు ప్రత్యేకంగా ఒక కేంద్రాన్ని నెలకొల్పవలసిందిగా ఆసియా దూరప్రాచ్యదేశాలు ఆర్థిక సంస్థను అడుగుతున్నట్లుగూడా తెల్పారు.

గుజరాత్, రాజస్థాన్ ఉత్తరప్రదేశ్ జమ్ము, కాశ్మీర్ ప్రభుత్వ ప్రతినిధులు పాల్గొన్న చిన్న నీటి వనరుల అభివృద్ధి సమస్యలు పరిశీలించే ప్రాంతీయ సమావేశాన్ని ప్రారంభిస్తూ శ్రీ పాటిల్ పై విషయాన్ని వెల్లడించారు

ఆసియా, దూరప్రాచ్య దేశాల ఆర్థిక కమిషన్ వారు యీ కేంద్రాన్ని నెలకొల్పేందుకు తాత్కాలికంగా యిందనీరు కొంటున్నారు. తాలాల నిర్మాణం సమస్యలపై కేంద్రీకరించి పనిచేయడానికి వీలవుతుందన్నారు.

రాజస్థాన్ యిదారిప్రాంతంలో, టూగర్పూర్‌లో ఉపనదులలో గూడా ఆశించి యెరుగనంత పెద్దయెత్తున నీటి ఊట బైటపడింది అని వివరించారు. కాశ్మీర్ మధ్య ప్రాంతంలో గంటకు 31 వేలగాలన నీరు పాకిస్తాన్ గంగలోనుంచి భూతలంపైకి పొర్లుకు వస్తుందన్నారు. (సామాన్యంగా 20 వేల గాలన్ల నీరు వస్తేనే బాలా గొప్పగా పరిగణిస్తాము; గొట్టపు బావుల క్రింద్రి పేద్యం గంగానీరు ప్రాంతముకై ఇంతకాలం వరిమితమై వుండేది ఇపుడది దేశ వ్యాప్తమవుతున్నదన్నారు.

తృతీయ పంచవర్షప్రణాళికలో చిన్న నీటి వనరుల అభివృద్ధికి కేటు 800 కోటు కేటాయించారన్నారు.

దేశంలో 85 వేల సాగునీటి చెరువులు, 60 లక్షల సాగునీటి బావులు దేశంలో ఉన్నాయి. దేశంలో రెండు లక్షల బావులకు మాత్రమే విద్యుచ్ఛక్తి సౌకర్యం వుంది. విద్యుచ్ఛక్తిని చవుకగా వ్యవసాయదారులకు లభింపజేసే విషయం రాష్ట్ర ప్రభుత్వాలు సామంతాలతో ఆలోచించాలని శ్రీ పాటిల్ సూచించారు

మైనర్ ఇరిగేషన్ ఎదకాలనిర్వహణకు సంబంధించి సాంకేతిక జ్ఞాన శిక్షణ, పరిశోధన నిలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం రెండు పథకాలు తయారు చేసిందనీ యీ పథకాలు అమలుకు రు. 80 లక్షలు ఖర్చవుతుందన్నారు.

నవంబరులో జరిగే క్రికెట్ పోటీలకు సన్నాహాలు

హైదరాబాదు, అక్టోబరు 26

నవంబరు 18, 19, 20 తేదీలలో జరుగనున్న క్రికెట్ పోటీలకు ఏర్పాటు చురుకుగా సాగుతున్నాయి. పశ్చిమదిశలోని శాశ్వత గ్యాలరీలపని దాదాపు పూర్తి అయింది తాత్కాలిక గ్యాలరీలపని మాత్రం చురుకుగా సాగుతున్నది

ఈ పోటీల పలేమైదాన్‌లో ఇంగ్లండు జట్టుకు క్రికెట్ కంట్రోల్ లోపు అధ్యక్షుడు 11వ జట్టుకు మద్రాసు జట్టుగుతాయి.

40 వెల మంది పేక్షకులకు ఇక్కడి ఏర్పాట్లు చేస్తున్నారు. టిక్కెట్లు కోసం జనం విరగబడుతున్నారు. నవంబరు 1 నుంచి టిక్కెట్లు అమ్మకం ప్రారంభమవుతుంది

నాణ్యమైన స్థలాలు ఎదేచ్ఛేందుకు అభిమానులు లేదేని పోటీగిందాలని ఆశేకులు కొంగా అడ్డుపడ 27 వరకు యీ పోటీని పొడిగించేరు.

క్రికెట్ కంట్రోల్ లోపు ఎదుట 11వ జట్టులో పెద్దు ఆటగాళ్ళు ఉంటారు శ్రీ సి. కె. నాయుడు యీ జట్టు కెప్టెన్‌గా ఉంటారని అనుకొంటున్నారు. యస్. జి. అధికారి, పోటీ నవాబ్, యస్ పి గుప్త, యం ఎల్ జయసింహా రమాకాంత్ దేశాయి అజితవర్మా కె పరేశాయి సరిగా దురాని యస్. అంబర్సీ తదితరులు యీ జట్టులో ఉంటారు.

అబ్బాసీ అలీబేగ్‌ను మా దా యీ పోటీలో చేర్చడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి ఈ పోటీలో పాలొనేందుకు ఆక్సిఫర్డ్ విశ్వవిద్యాలయాన్ని అనుమతి కోరుతున్నారు. యం. ఎ. సి. జట్టులో డెక్సర్, జి పుల్లర్. యం, జె కె. స్మిత్ కె బారింగ్టన్, తదితరులు ఉంటారు.

డెయిలీమిలాప్ ఫుట్‌బాల్ టోర్నమెంట్

హైదరాబాద్ అక్టోబరు 26

డెయిలీమిలాప్ ఫుట్‌బాల్ టోర్నమెంటుకు ఎంట్రీలు పంపకోటానికి నవంబరు 10 తేదీ వరకు గడువు ఉంది ఈ మ్యాచులు నెహరూ కాలేజి మైదానంలో జరుగుతాయి.-ఎ. ఎస్. ఎస్.

గుంటూరు

గుంటూరు అక్టోబరు 27

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము చరామోదించిన 26 వ నెంబరు అమ్మకపు పన్ను రెండవ సవరణ చట్టానికి ఆక్షేపణ తెలియజేయడానికి. ఈ రోజు నగరంలో అన్ని రకాలకొట్లు మూసివేయబడినవి. (స్వ వి.)

గుంటూరులో కుస్తీ పోటీలు

జనవరిలో ఏర్పాటు

గుంటూరు, అక్టోబరు 27

జనవరి 14 15,16లలో ఇక్కడి కుస్తీ పోటీలు జరుగుతాయి ఈ పోటీలలో పాలొనదలచిన పహిలవాన్లంతా ఆయాజిల్లాల సంఘాల ద్వారా పరిశీలించి ఎంపాలి. రాష్ట్ర సంఘంలో అప్రిలోటుకా లాలోపే వస్తాదులు రాష్ట్ర సంఘానికి పరిశీలనకు పంపవచ్చు

వృత్తిగా పేరుకొన్న వస్తాదులెవరూ యీ పోటీలలో పాలొనకూడదు జిలాలా రులో ప

(శ్రీ) కె. వి. రంగారెడ్డి ప్రకటన శోచనీయం

పి. సి. సి. మహిళాసభ్యుల నిరసన

హైదరాబాద్, అక్టోబర్ 27

అర్హులైనవారు లేని కారణంగాను, తగిన నియోజక వర్గాలు లేని కారణంగాను మహిళలకు 15శాతం స్థానాలు కేటాయించాలన్న వాగ్దానాన్ని పి. సి. సి. అమలు జరుపలేక పోయినదని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి చేసిన ప్రకటనను నిరసిస్తూ ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలో సభ్యులైన మహిళలు నేడు గాంధీ భవన్‌లో సమావేశమై తీర్మానించారు.

గెలుపొందే మహిళలకు మాత్రమే పార్టీ టికెట్లు ఇవ్వటం జరిగినదని కూడా శ్రీ రంగారెడ్డి తమ ప్రకటనలో పేర్కొన్నారు.

పి.సి.సి. సభ్యులైన మహిళల సమావేశానికి కాసన సభ్యురాలు శ్రీమతి లక్ష్మీ కాంతమ్మ అధ్యక్షత వహించారు. ఉప ముఖ్యమంత్రి తమ ప్రకటనలో పేర్కొన్నట్టు కప్పిపుచ్చారని ఈ సమావేశం ప్రకటించింది.

అన్ని రకాలా అర్హతలుకల పెక్కుమంది మహిళా అభ్యర్థుల సమక్షం పరిశీలించకేవలమే ప్రస్తుతం కాసన సభ్యులుగా ఉన్న మహిళల అభ్యర్థిత్వాన్నిమాత్రం ఏకగ్రీవంగా నిర్ణయించటం జరగలేదనీ, వీరైనంతవరకు పోటీలో సభ్యులుగా ఉన్నవారినే తిరిగి అభ్యర్థులుగా నిర్ణయించాలని తమ తైతమాలా ఏర్పరచుకున్న నిర్ణయాన్ని పార్టీ మీదట జరిగినదని తీర్మానం పేర్కొంటున్నది పురుషులైన అభ్యర్థుల విషయంలో ఎంతో ఆదరంగా విజయావకాశాలు ఉన్న మహిళా అభ్యర్థులను నిర్లక్ష్యం చేసిన సందర్భాలున్నాయని, 64 మంది మహిళా పార్టీ అభ్యర్థిత్వానికై దరఖాస్తు పెట్టారన్న విషయమే, శ్రీ రంగారెడ్డి ప్రకటన వాస్తవ పరిస్థితి ఉనికిని చెప్తున్నదనీ, తీర్మానంలో పేర్కొనటం జరిగినది.

తమ అభిప్రాయానుసారం 15 శాతం స్థానాలు మహిళలకు లభించవలసిందిగా ఈ సమావేశం కేంద్ర కాంగ్రెస్ ఎన్నికల కమిటీకి విజ్ఞప్తి చేసినది.

—(ఎ. యస్. యస్.)

"సహకారం" నాల్గవసంచిక ఆవిష్కరణోత్సవం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

ఏలూరు, అక్టోబర్ 27

సెంట్రల్ రైల్వే అకౌంట్స్ విభాగం ఉద్యోగుల సంఘం వారి "సహకార" నాల్గవ సంచిక ఆవిష్కరణోత్సవం విన్న వేడుకలు జరిగినవి. ఆ సందర్భంగా జరిగిన సభకు డిప్యూటీ చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ శ్రీ డి. పెరి అధ్యక్షత వహించారు.

కార్యదర్శి శ్రీ వి. జి. రామానుజం "సంగం" ప్రధాన సంపాదకుడు శ్రీ ఆజాద్ అలీలు ప్రసంగించారు.

హిందీ పత్రికలు ఉత్తరాలుగా ఇచ్చిన పిలుపును ఉర్దూ విభాగానికి ఇహూకరించార్చు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో లెక్చరర్‌గా పనిచేసిన శ్రీ గిరిజా శంకర్ శర్మ, వ్రాసిన నందేశమూరికారి శ్రీ రామచంద్ర రావు కమ్మయిలీ అకౌంట్స్ ఆఫీసులో పనిచేస్తున్న శ్రీ అనందరావులు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. శ్రీ పాగిల్ అధినేత వ్యక్తిగతంగా ఒక బహుమతి ఇచ్చారు.

సంగంను తెలుగులోకి వత్రికను చేయాలని శ్రీ పెరి సూచించారు. సంయుక్త కార్యదర్శి శ్రీ జి.వి.కే. సహాయ్ వందన సమర్పణ చెప్పారు.

ప్రాథమిక విద్యాసమితి సమావేశం

న్యూఢిల్లీ, అక్టోబర్ 27

తృతీయ ప్రణాళిక కాలంలో ప్రాథమిక విద్యాభివృద్ధికి తీసుకోదగు వివిధ చర్యలను పరిశీలించడానికి గాను, అఖిలభారత ప్రాథమిక విద్యాసమితి పంచమ సమావేశం ఇక్కడ విజ్ఞాన భవన్‌లో ఈ నెల 30,31 తేదీలలో జరుగుతుంది.

ప్రాథమికోపాధ్యాయుల శిక్షణ ప్రమాణాలను పెంపొందించడం, పోషకాహార పథకాలకు యితోధికంగా గ్రాంటులివ్వడం, బాలికా విద్యావ్యాప్తి ప్రత్యేక పాఠ్యక్రమాలు రూపొందించడం పాఠశాలా విద్యార్థులకు మధ్యాహ్న భోజన సదుపాయం కలిగించడం, ప్రాథమిక పాఠశాలలో హింది బోధనకు సౌకర్యాలు కల్పించడం. మొదలైన విషయాలు కూడా ఈ సమావేశంలో పరిశీలించబడతాయి.

జాతీయ ఉత్పత్తి అభివృద్ధి మండలి సమావేశం

న్యూఢిల్లీ, అక్టోబరు 27

జాతీయ ఉత్పత్తి అభివృద్ధి మండలి మూడవ వార్షిక సమావేశాన్ని అక్టోబరు 30 వ తేదీ సోమవారంనాడు కేంద్ర కార్మిక, ఉద్యోగ కల్పన, ప్రణాళికాశాఖ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా ప్రారంభిస్తారు. పరిశ్రమల మంత్రి శ్రీ మహతాబ్ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు. రెండు రోజులపాటు జరిగే ఈ సమావేశంలో మండలి కార్యకలాపాలను సమీక్షిస్తారు. ఉత్పత్తి అభివృద్ధికి అవలంబించ తగిన విషయాలు కూడా ఈ సమావేశంలో చర్చ జరుగుతుంది.

ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి.

వస్త్రాలు పంపాలని విజ్ఞప్తి

న్యూఢిల్లీ అక్టోబరు 27

"దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వరదాధనమంత్రి జాతీయ సహాయనిధికి విరాళాలు పంపిన వారందరికీ కృతజ్ఞత తెలుపుతూ ప్రధానమంత్రి దేశంలో పెచ్చెత్తున్న వివిధ సంఘటనలు నందువల్ల ఈ నిధి నుంచి విరివిగా డబ్బు వెచ్చించవలసి వస్తోందని వీరోదలో ముఖ్యంగా వస్త్రాలు దుప్పట్లు బాధితులకు చాలా అవసరం కాబట్టి ఇటువంటి దుప్పట్లు దానం చేయ దలచిన దిగా జిల్లా మిల్లులకు ఇతర సంస్థలకు విజ్ఞప్తి చేశారు. వస్త్రాలు దుప్పట్లు బీహార్ గవర్నమెంటుకు పంపవచ్చును. వరదలవల్ల అనాథ్యాక్ష బాధితులకికాని ఆపారమైన కష్ట నష్టాలు సంభవించాయని వారు తమ సర్వస్వం కోల్పోయారని గుర్తుంచుకోవాలని ప్రధాని కోరారు.

నెహ్రూతో అమెరికా పారిశ్రామికవేత్తలు సంప్రదింపులు

న్యూఢిల్లీ, అక్టోబరు 27

ప్రధాని నెహ్రూతో నిన్న 90 నిమిషాలు అమెరికా ఎమ్ముఖ పారిశ్రామిక వేత్తలు సంప్రదింపులు జరిపారు దానితో వీరు ఇక్కడి పరిస్థితి తెలుసుకొన్నట్లే.

నెహ్రూతో జరిగిన సంభాషణలు సంతృప్తికరంగా ఉన్నాయని వారు ప్రతినిధి ఒకరు చెప్పారు.

భారతదేశం అభివృద్ధికి సాంకేతిక సహాయాన్ని పెట్టుబడి ద్రవ్యాన్ని ఇతోధికంగా సంపగలమని ఆయన అన్నారు.

వీరంతా అమెరికా రాయబారి గాల్‌బ్రియత్‌తో విందారగించారు.

భారత పెట్టుబడి కేంద్రం అధ్యక్షుడు జి యల్ మోహతాతోకూడా వీరు సంప్రదించారు.

140 కారట్ల వజ్రం

జొహానెస్‌బర్గ్, అక్టోబరు 27

ట్రాన్స్వాల్‌లోని వాల్‌నది ఒడ్డున ఉండే ఎండ్సర్‌టన్ వద్ద 140 కారట్లుగల ఒక వజ్రం కనిపించింది. పావురాయి గ్రుడ్డంత పరిమాణంలో ఉండే యీ వజ్రం సరియైన విలువ ఎవ్వరూ కచ్చితంగా నిర్ణయించలేరు. దీని ఖరీదు కనీసం 7 000 పౌనులు ఉండవచ్చునని అంచనా వేశారు

ఇండియాకు భద్రతా మండలి సభ్యత్వం

అంతర్జాతీయ సోషలిస్టు సదస్సు సూచన

రోం, అక్టోబర్ 27

భద్రతా మండలి సభ్యత్వాన్ని పెంచాలనీ భారతదేశానికి సభ్యత్వ మివ్వాలనీ అంతర్జాతీయ సోషలిస్టు సదస్సు సిఫారసు చేసింది.

భద్రతా మండలి ఆర్థిక, సాంఘిక మండలులను, సచివాలయాన్ని పునర్వ్యవస్థీకరించాలని కోరుతూ ఒక తీర్మానాన్ని చేసింది.

సభ్యత్వం పెంచబడిన భద్రతా మండలిలో భారత దేశం శాశ్వత సభ్యురాలుగా వుండాలని చైనా సభ్యత్వాన్ని పీకింగ్ ప్రభుత్వానికి ఇవ్వాలని విడిగా సూచించింది.

అధ్యక్షత అంతర్జాతీయ శాంతి ఉద్యమాన్ని స్థాపించడం ద్వారా సమితిని పటిష్టం చేయాలనీ కూడా సదస్సు సూచించింది. అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందజేయడానికి కొన్ని దేశాలు నిరాకరిస్తున్నందుకు ఆందోళనను వెలిబుచ్చింది.

దక్షిణాఫ్రికా, అంగోలా, అల్జీరియా సమస్యల పరిష్కారానికి ఆఫ్రికా ఖండ ప్రజలు చర్యలు తీసుకోవాలని కోరుతూ ఒక తీర్మానాన్ని చేసింది.

అంగోలా, మొజాంబిక్‌లలో పోర్చుగల్ అనుసరిస్తున్న దమన విధానాలను విరవించింది.

నేపాల్ పరిణామాల పట్ల ఆందోళన

రోం, అక్టోబర్ 27

నేపాల్‌లోని ఇటీవలి పరిణామాల పట్ల ప్రధాని శ్రీ కొయిరాలా తదితర మంత్రుల అరెస్టువల్ల ఆందోళనను వెలిబుచ్చుతున్న ఒక తీర్మానాన్ని, అంతర్జాతీయ సోషలిస్టు సదస్సు ఏకగ్రీవంగా ఆమోదించింది

(పి. టి. ఐ.)

అస్పృశ్యతా నివారణ చట్టం క్రింద కేసులు

న్యూఢిల్లీ, అక్టోబర్ 27

అస్పృశ్యతా నివారణ నేరాలు చట్టం 1955 క్రింద నేరాలకు యీ యేడాది జనవరి 31 లో ఆపరిన ఆరు నెలలలోనూ దాదాపు 250 కేసులు నమోదయి వివిధ రాష్ట్రాల నుంచి అందిన సమాచారాన్నిబట్టి తెలుస్తోంది.

1955 జూన్ 1 న తేదీన యీ చట్టం అమలులోకి వచ్చింది. ఈ చట్టాన్ని అమలు జరిపే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదే.

ఈ చట్టం క్రింద మధ్యప్రదేశ్‌లో 61, మైసూరులో 45 గుజరాతులో 38 కేసులు నమోదయ్యాయి. నగలున సుమారు 50 శాతం కేసులలో నేరస్థులకు శిక్షలు విధించారు. మధ్య ప్రదేశ్‌లో ఆ శాతం 76.15 మైసూరులో 68

ఈ చట్టం నిబంధనలను సమర్థవంతంగా అమలు జరపవలసిందని కోరుతూ దేశీయాంగ మంత్రిత్వ శాఖ రాష్ట్రాలకు అప్పుడప్పుడు తగు సూచనలు పంపుతోంది.

ఆర్థిక వ్యాయశాఖ మంత్రి శ్రీ కాను బ్రహ్మానందరెడ్డి అక్టోబరు 28 వ తేదీన రాత్రి 9-25 గంటలకు స్టీలుదారి కిన్యాలు పేరాడు అక్కడినుంచి గిరిజాపురి వెళ్ళి అక్టోబరు 30 వ తేదీన ఉదయం 5-30 గంటలకు హైదరాబాదుకు తిరిగివస్తారు.

సనత్‌నగర్ మందుల ఫ్యాక్టరీ మూడేళ్లలో ఉత్పత్తి ప్రారంభం

తుది ఏర్పాట్లు చేయటానికి వారంరోజులలో రష్యన్ నిపుణుల బృందం రాక

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 27

సనత్‌నగర్‌లో రు. 15 కోట్ల వ్యయంతో నిర్మించనున్న మందుల ఫ్యాక్టరీ గురించిన తుది అంచనాలను తయారుచేసే నిమిత్తం రష్యన్ ప్రవీణుల బృందం ఇక్కడకు నవంబర్ 3 న రానున్నది.

ఇక్కడ రష్యన్ ప్రవీణులు రెండు రోజులు ఉంటారు.

ప్రాజెక్టు నిర్వహణాధికారి శ్రీ కె. వి. శ్రీనివాసన్ తదితర అధికారులతో వారు చర్చలు జరుపుతారు.

పల్నా మందులను టి బి వ్రణాంక మందులను ఓటమిసిలన్న మందులను ఈ ఫ్యాక్టరీ తయారు చేస్తుంది.

ఫ్యాక్టరీ స్థాపనకు ప్రాథమిక పనులు చురుకుగా సాగుతున్నాయని ప్రాజెక్టు నిర్వహణాధికారి శ్రీ శ్రీనివాస్ పత్రికా విలేకరులకు తెలిపారు. 1964 లో ఫ్యాక్టరీ ఉత్పత్తి ప్రారంభిస్తుంది ఫ్యాక్టరీ నిర్మాణానికి ఉద్దేశించిన రు. 2 కోటల సలాన్ని కూడా రష్యన్ ఎగుమతి సంస్థ సమకూర్చిస్తాయి. 600 ఎకరాల మేరలో ఫ్యాక్టరీని నిర్మిస్తారు. 400 మందికి పైగా సిబ్బందికి గృహాలను నిర్మిస్తారు ఫ్యాక్టరీ ఉత్పత్తి చేయడం ప్రారంభించేసరికి సనత్‌నగర్‌లో ఒక పట్టణం వెలుస్తుంది.

కాంగ్రెస్ 67 వ మహాసభకు సన్నాహాలు

10 లక్షల మందికి వసతి సదుపాయాలు

పాట్నా, అక్టోబరు 27

వచ్చే జనవరిలో ఇక్కడ జరగనున్న జాతీయ కాంగ్రెస్ 67 వ మహాసభకు 10 లక్షలమంది రాగలరని ఆహ్వాన సంఘం అంచనా వేసింది ప్రచార సంఘం అధ్యక్షుడు శ్రీ ఎల్. ఎన్. యూ తెలియజేశారు.

వారివారిహోదాకు తగినట్టు 3 లక్షల మందికి వసతి సదుపాయాలు కల్పించడం జరుగుతుందని పాట్నానుంచి వలసలకి సభ్యులనుంచి పాట్నాకు వచ్చిపోయేవారికి తగిన సౌకర్యాలను కల్పించమని రైల్వే బోర్డును అర్థించామనికూడా తెలియజేశారు. కేంద్రమంత్రులు రాష్ట్రమంత్రులు మొత్తం వెయ్యిమంది మహాసభకు హాజరవగలరని ఆయన అన్నారు.

మహాసభ కార్యక్రమాలన్నింటినిచిత్రంగా తయారుచేయాలని కూడా నిర్ణయించారన్నారు. అనంతరం ఈ చిత్రాన్ని కాంగ్రెస్ ప్రచారార్థం వినియోగిస్తారు.

శ్రీశరన్నవరాత్రోత్సవములు

ఏలూరు, అక్టోబరు 27

అక్టోబరు 10 నుంచి 19 వరకు స్థానిక సంస్కృత పాఠశాలలో విద్యార్థి సమితిచే శరన్నవరాత్రోత్సవములు జరుపబడినవి. అష్టగ్రహ పూజ శాంతి ద్వారా జగత్కల్యాణార్థమై లక్షకుంకుమార్చనము, రుద్రాభిషేకము సహస్రనామార్చనము గోపూజ మొదలగు కార్యక్రమములు సాగినవి. సాయంకాలము అందు విద్యార్థులు కావ్యపఠనములు, శాస్త్రోపన్యాసములు, జరిపినారు.

ఫ్రాన్స్‌లో ప్రభుత్వ రవాణా కార్మికుల సమ్మె

పారిస్, అక్టోబరు 26

ఫ్రాన్స్‌లో ప్రభుత్వ రవాణా సంస్థకు చెందిన సుమారు 5 లక్షల మంది కార్మికులు నేడు 24 గంటల సమ్మె ప్రారంభించారు. అయితే సమ్మె అనుకొన్నంత విజయవంతం కాలేదు. భూగర్భ రైళ్ళు, బస్సులు, సబర్బన్ రైళ్ళు లేనప్పటికీ చాలా మంది ఉద్యోగులు ఎలాగో ఓలాగు ఆఫీసులకు చేరుకున్నారు. —ఎ ఎస్ ఎస్.

నగరంలో డిఫ్తీరియా వ్యాధి

ప్రబలంగా లేదని కార్పొరేషన్ వివరణ

హైదరాబాదు, అక్టోబరు 27

డిఫ్తీరియా అంటువ్యాధి రూపంలో నగరంలో విజృంభించలేదని హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ నేడిక్కడ ప్రకటించినది.

ఈ విషయం వ్యాపించిన వదంతులు, పత్రికా వార్తలను ఖండిస్తూ, ఈ రుతువులో పిల్లలకు డిఫ్తీరియా వ్యాధి సోకే అవకాశం ఎప్పుడూ ఉంటుందని అధికారి ప్రకటనవెలువరించినది. అంటువ్యాధి విధానంలో డిఫ్తీరియా నగరంలో ప్రబలంగా ఉన్నదని కొన్ని పత్రికలలో ప్రచురిత వార్తలను అధికార ప్రకటన ఖండించినది. డిఫ్తీరియా నిరోధక పథకాన్ని ఆరోగ్య శాఖాధికారులు అమలు చేస్తున్నారనీ, ఈ వ్యాధి కనిపించిన ప్రదేశాల్లో వ్యాప్తికాకుండా చర్యలు తీసుకోవటం జరుగుతున్నదనీ. అధికార ప్రకటన తెలుపుతున్నది.

బస్తీప్రాంతం, ఆఫ్రికా వంటి చుట్టుపక్కల ప్రదేశాలు నేడు తా కలిగించినట్లు చేయరించాలని ఈ వ్యాధి కనిపించిన విషయంలో వెంటనే కార్పొరేషన్ ఆరోగ్యశాఖాధికారికి తెలియజేయాలనీ, ఈ విషయంలో పైద్యులు కూడా సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేయటం జరిగినది

(ఎ ఎస్ ఎస్

నేపాలు రాజదంపతులకు పీడ్కోలు

కలకత్తా, అక్టోబర్ 27

హాంకాంగ్‌నుంచి నిన్న ఇక్కడికివచ్చిన నేపాలు రాజు మహేంద్ర నేడు తమ స్వదేశ విమానంలో ఖాట్మాండుకు బయలుదేరి వెళ్ళారు

మహేంద్రతో పాటు, ఆయన సతీమణి, కుమార్తె, విదేశాంగ మంత్రి దాక్టర్ తులసి గిరి కూడా ఉన్నారు.

దండం విమానాశ్రయంలో వారికి వీడ్కోలు బెంగాలు మంత్రి శ్రీ దాస్‌గుప్తా తదితర అధికారులు వీడ్కోలు ఇచ్చారు.

చేనేత వస్త్రం నిల్వల కొనుగోలుకై రుణ సౌకర్యం

రాష్ట్ర ప్రభుత్వానికి అభ్యర్థన

హైదరాబాద్, అక్టోబర్ 27

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలోని 700 పారిశ్రమిక సంఘాలవద్ది నిలవలుగా చేనేత వస్త్రాన్ని కొనుగోలు చేసే నిమిత్తం, విజయవాడలోని ఆంధ్ర చేనేత పారిశ్రామిక సహకార సంఘానికి 10 లక్షల రూపాయలు వెడ్డీ లేకుండా స్వల్పకాలిక రుణంగా ఇవ్వవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ ఆంధ్ర చేనేత పారిశ్రామికుల కాంగ్రెస్ సంఘం కార్యవర్గం తీర్మానించినది.

ఈ నెల 24 వ తేదీనాడు జరిగిన సమావేశంలో కార్యవర్గం ఆమోదించిన ఈ తీర్మానాన్ని నేడు తొలుత చేయటం జరిగినది.

చేనేత సహకార సంఘాలవద్ద చేనేత పారిశ్రామికులవద్ద నిరాదరంగా నిలవలుగా చేనేత వస్త్రం వల్ల ఏర్పడిన తీవ్ర పరిస్థితి పట్ల కార్యవర్గం ఆందోళనను వ్యక్తం చేసినది

నిరుద్యోగులైన చేనేత పారిశ్రామికులకు పని కల్పించే నిమిత్తం ప్రాథమిక సహకార సంఘాలకు తగినంత పెట్టుబడి సమకూర్చటమో లేక సమిష్టి చేత కేంద్రాలను నెలకొల్పటమో చేయవలసిందిగా ప్రభుత్వానికి కార్యవర్గం విజ్ఞప్తి చేసినది.

చేనేత సహకార సంఘాలకు పెట్టుబడులను సమకూర్చే నిమిత్తం ఒక కేంద్ర సహకార బ్యాంకును రాష్ట్ర చేనేత పెట్టుబడి సంస్థను నెలకొల్పవలసిందిగా అభ్యర్థిస్తూ కార్యవర్గం మరో తీర్మానాన్ని ఆమోదించినది. (పి. టి. ఐ.)

ప్రతిదేశానికీ జాతీయ జర్నలిజం సంఘం

జర్నలిజం సదస్సు సిఫారసు

న్యూఢిల్లీ, అక్టోబరు 27

దక్షిణ, తూర్పు ఆసియా దేశాలలో ప్రతి దేశంలోనూ ఒక జాతీయ జర్నలిజం సంఘాన్ని ఏర్పరచాలని యునెస్కో ఏర్పాటు చేసిన జర్నలిజం సదస్సు సిఫారసు చేసిందని పంజాబ్ విశ్వ విద్యాలయంలో జర్నలిజం విభాగాధిపతిగా పనిచేస్తున్న శ్రీ పి. పి. సింగ్ పత్రికా ప్రతినిధులకు తెలియ జేశారు.

దక్షిణ, తూర్పు ఆసియా జర్నలిజం ఉపాధ్యాయుల సంఘాన్ని సదస్సులో పాల్గొన్నవారు ఫిలిప్పీన్ దేశస్థుడు ఆచార్య అర్మాండో మలేసు ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారనీ ఆయన తెలియ జేశారు.

సరిహద్దులలో తూర్పు జర్మన్ పోలీసులు

బెర్లిన్ (తూర్పువిభాగం) అక్టోబర్ 27

తూర్పు-పశ్చిమ జర్మనీల సరిహద్దులలో తూర్పు జర్మన్ పోలీసులను సమీకరించారు. ఆ పరిసరాలలో రష్యాసాయుధ కవచ శకటాలున్నట్లు కనిపించడంలేదు.

నిన్న తూర్పు బెర్లిన్ నగరంలోకి వచ్చిన సుమారు 30 సాయుధ కవచ శకటాలు అంతర్ జర్మన్ సరిహద్దులో వున్న యువరాజు ప్రాసాదంలో వున్నట్టు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

(పి. టి. ఐ.)

ఆంధ్రప్రదేశ్ ఉర్దూ సదస్సు

డిసెంబర్ 3 న ప్రారంభం

హైదరాబాదు, అక్టోబర్ 27

డిసెంబర్ 3 న ఇక్కడ జరిగే ఆంధ్రప్రదేశ్ ఉర్దూ సదస్సుకు సమ్మతించారు శ్రీ దామోదరం సంజీవయ్య ప్రారంభోత్సవం చేస్తారు. ఈ సదస్సును అంజుమాన్ పి. తకీమ్ ఏర్పాటుచేసింది. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలోని ప్రముఖ ఉర్దూ రచయితలు కవులు ఈ సదస్సుకు హాజరవుతారు.

(స్వకీయ విలేకరి)

భద్రాచలం అక్టోబర్ 27

భద్రాచలం లోని ప్రత్యేక ప్రచారకులు విదేశీ పర్యటన నుండి తిరిగివచ్చిన దాక్టర్ విషప్రైడ్ రెవ పి. సాలమన్ గారికి స్వాగతం యిచ్చారు

యీ సందర్భంలో రెవ యల్. సుధీన్ అధ్యక్షతను జరిగిన బహిరంగ సభలో విదేశీకు స్వాగత పత్రం చదివారు

సభలో మాట్లాడుతూ రెవ్ రెవ. సాలమన్ గారు తనకు విదేశ పర్యటనలో కలిగిన అనుభవాలను వివరించారు ఆదేశాలలో జరుగుతున్న సువార్త వ్యవసాయాన్ని గూర్చి తెలియజేశారు.

అంతర్జాతీయ చలన చిత్రోత్సవం

ఢిల్లీలో ప్రారంభం

న్యూఢిల్లీ, అక్టోబర్ 27

అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలకు ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నేటి సాయంకాలం ఇక్కడ ప్రారంభోత్సవం జరిపారు

ఏడు రోజులపాటు జరగనున్న ఈ చలన చిత్రోత్సవంలో పాల్గొననున్న 38 దేశాలలో 13 దేశాలు అధికార ప్రతినిధివర్గాలను పంపనున్నట్టు తెలియజేసినవి. రష్యా జపాన్ అర్జెంటైనా ఉరుగ్వేయా, హాంకాంగ్, వియత్నాం రిపబ్లిక్ ప్రతినిధి వర్గాలవారు న్యూఢిల్లీకి చేరారు.

భారత దేశంలోని పెక్కుమంది సుప్రసిద్ధనటీనటులు, దర్శకులు, చిత్ర నిర్మాతలు కూడా చలనచిత్రోత్సవ కార్యక్రమాలలో పాల్గొంటున్నారు. ఈ సందర్భంలో వివిధ దేశాలకు చెందిన 50 కి పైగా చిత్రాలను 50 థియేటర్లలో చిత్రాలను ప్రదర్శిస్తారు

దక్షిణ భారత నటీనటుల సమాఖ్య

నూతన కార్యవర్గం ఎన్నిక

న్యూఢిల్లీ, అక్టోబరు 27

దక్షిణ భారత నటీనటుల సమాఖ్య వార్షిక సర్వసభ్య సమావేశం యీ నెల 22 న వార్ట్ ఎవెన్యూలోని ఎం. సి లక్షిణ లో కుమారి మోతే వేద కుమారి ఎం సి అధ్యక్షతన జరిగింది కార్యదర్శి శ్రీ టి రామచంద్రరావు తన వివేదికలో. సమాఖ్య సాధించిన వర్గగతిని సమీక్షించారు. తదనంతరం కోశాధికారి శ్రీ వ్యాయపతి రామవేంద్రరావు సమాఖ్య ఆయవ్యయ వివరాలను, ఆడిటర్లు సమర్పించారు. సమాఖ్య ఆర్థికంగా కూడా పటిష్టత సాధిస్తున్నదనీ, సభ్యుల నిరంతర కృషివల్ల సహకారాల వల్లనే ఇది సాధ్యపడినదనీ. పేర్కొన్నారు.

తరువాత సభ్యులు ఈ క్రింది మూడు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు:

అధ్యక్షులు: కుమారి మోతే వేద కుమారి. ఉపాధ్యక్షులు: శ్రీ ఎ. వి రంగారావు శ్రీ టి ఎస్. సుబ్బయ్యా. కార్యదర్శి: శ్రీ న్యాయపతి రామవేంద్రరావు సంయుక్త కార్యదర్శి: శ్రీ ఎం. వి వారాయణరావు; కోశాధికారి: శ్రీ కె వి. వి. రంగారావు; సభ్యులు: డా॥ అయ్యగారి వీరభద్రరావు, శ్రీయుతులు టి రామచంద్రరావు, ఎం. ఎస్ వి ప్రసాద్, జి శ్రీనివాసరావు కుమారి ఎం ఇ ము ద్యూల్.

తదనంతరం కొంద. సభ్యులు నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలనందజేస్తూ కొన్ని సలహాలు సూచనలు ఇచ్చారు ఈ కార్యవర్గం 1963 జనవరి వరకు పదవిలో వుండడానికి సభవారు అనుమతించారు.

నూతన కార్యదర్శి శ్రీ రామవేంద్రరావు కృతజ్ఞతాభివందనములతో సభా కార్యక్రమం ముగిసింది.

ఐ. ఎ. యస్. పరీక్షలకు హాజరు కాదలచిన వారికి బెంగుళూరులో శిక్షణ

బెంగుళూరు అక్టోబరు 27

ఐ. ఏ యస్. పరీక్షలకు, తదితర కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ పరీక్షలకు హాజరు కాదలచిన షెడ్యూల్డు కులాల, షెడ్యూల్డు తరగతుల అభ్యర్థులకు శిక్షణ ఇవ్వడానికి ఇక్కడ ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వ్యవసాయమంత్రి శ్రీ యన్. రాజయ్య చెప్పారు

ఇక్కడ 30 మందికి శిక్షణ ఇస్తారు. జనవరినుంచి యీ శిక్షణ ప్రారంభమవుతుంది.

ఈ కులాలకు చెందని వారికి కూడా ఇక్కడ చేరేందుకు అవకాశం ఉండాలని ఆయన అన్నారు

కేంద్రమంత్రి శ్రీ బి. యస్ దాకార్ యీ విషయమై మాట్లాడాడనీ, త్వరలోనే రాష్ట్రప్రభుత్వ సలహాను కేంద్రప్రభుత్వానికి పంపుతామని ఆయన అన్నారు

ఉత్తర భారతంలో ఇలాంటి కేంద్రం అలహాబాదులో ఒకటి ఉన్నది దక్షిణాదిన ఒకటి అవసరమని దాకార్ అన్నట్లు శ్రీ రాజయ్య చెప్పారు.

రాష్ట్రాలలోను, కేంద్రంలోను కూడా ప్రభుత్వోద్యోగాలలో షెడ్యూల్డు కులాల వారు షెడ్యూల్డు జాతులవారు స్వల్ప సంఖ్యలో ఉన్నందుకు శ్రీ దాకార్ ఆందోళన చెందినట్లు శ్రీ రాజయ్య అన్నారు.

సుప్రీంకోర్టు కల్పించిన దృష్ట్యా బాధపడ్డిన ఉద్యోగాలకు పదోన్నతిని ఇవ్వడంలో రిజర్వేషను జాబితాన్ని ఎత్తివేయవలసిందిగా ఒక విషయాన్ని పరిశీలిస్తున్నట్టు దాకార్ అన్నారని రాజయ్య చెప్పాడు

నేపాల్‌కు చైనా విమానాలు

ఖాట్మాండు అక్టోబరు 27

చైనాకు చెందిన మంగోలియాకు సంబంధించిన అంతరం రాజు మహేంద్ర నేడిక్కడకు తిరిగి వచ్చారు.

నేపాల్‌కు మూడువందల చదరపు మైళ్ళ ప్రాంతాన్ని దత్తంచేయడానికి, మూడు విమానాలను సరఫరా చేయడానికి చైనా అంగీకరించిందని తెలియజేశారు ఎంతకాలం ఎన్నటి లాగానే నేపాల్ సొత్తు అన్నాడు.

నేపాల్ - టిబెట్ రహదారి నిర్మాణం అవసరంలో ఒక ఒప్పందం కుదిరిందని విన్నారు. —పి. టి. ఐ.

ప్రధానితో పంజాబ్ పి. సి. సి. అధ్యక్షుని చర్చలు

న్యూఢిల్లీ, అక్టోబరు 27

పంజాబ్ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు దర్బారాసింగ్ నేడు ప్రధాని నెహ్రూను కలవడానికి వచ్చేసరికి ఎన్ని కలకు రాష్ట్రంనుంచి అభ్యర్థులను నిర్ణయించి పని ఎంతవరకు వచ్చింది వివరించారు. ఆయన కేంద్రవ్యవహారాలమంత్రి శ్రీ లాల్ బహదుర్ శాస్త్రినికూడా కలిశారు.

శ్రీ నెహ్రూ జన్మదినం

న్యూఢిల్లీ, అక్టోబర్ 27

ప్రధాని నెహ్రూ ఈ యేడు తమ జన్మదినోత్సవాన్ని విదేశాలలో జరుపుకుంటారు.

తమ జన్మదినమైన నవంబర్ 14 వ తేదీనాడు ప్రధాని అమెరికాలో మెక్సికో నుంచి లాస్ ఏంజిల్స్‌కు వెళ్ళనున్నారు. అక్కడే ఆయన జన్మదినోత్సవం జరుపుకొంటారు.

ప్రధాని జన్మదినం సందర్భంగా ప్రఖ్యాత అమెరికన్ ఫిల్మ్ డైరెక్టర్ వాల్ట్ డిస్నీ లాస్ ఏంజిల్స్‌లోని డిస్నీల్యాండ్‌లో ఒక పార్టీ ఏర్పాటు చేస్తున్నారు. ప్రధాని జన్మదినానికి రెండు రోజుల ముందే యీ జన్మదినం పార్టీ జరుగుతుంది ఈ పార్టీలో 30 నుంచి 40 మంది వరకు బాల బాలికలు పాల్గొంటారు. —పి టి ఐ

ప్రధానినెహ్రూ అమెరికా పర్యటనకు ఏర్పాట్లు

న్యూఢిల్లీ, అక్టోబర్ 27

ప్రధాని నెహ్రూ అమెరికా పర్యటన ఏర్పాట్లు విషయమై వంద దేశాలవారికి గాను అమెరికా రాయబారి జాన్ కెన్నెత్ గాల్‌బ్రైత్ నేడు ఇక్కడికి వచ్చి గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌లో వెళ్లారు. నవంబర్ 3 వ వారంలో ఆయన ఇక్కడికి తిరిగి వస్తారు.

క్రీడాభూమి

యం. సి. సి. ఆటగాళ్లకు బొంబాయిలో ఘన స్వాగతం

బొంబాయి అక్టోబర్ 27

ఎం సి సి. క్రికెట్ జట్టు 17 మంది సభ్యులతో నేటి సాయంకాలం కరాచీ నుంచి ఇక్కడికి వచ్చినది.

కాంట్రాక్ట్ విమానాశ్రయంలో కొన్ని వేలమంది క్రికెట్ అభిమానులు విదేశ క్రికెట్ ఆటగాళ్లకు ఘనస్వాగతమిచ్చారు. తమ అభిమాన ఆటగాళ్లను చూడటానికి బంధువులకు ఇళ్లకు ఎక్కి కూర్చున్నారు.

ఆటగాళ్లకు స్వాగతం చెప్పటానికి భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు ఉపాధ్యక్షుడు శ్రీ పటేసింగ్ గాయకవాడ్ బోర్డు కార్యదర్శి శ్రీ ఎం చిన్నస్వామి శ్రీ వి. జె. ద

తూర్పు బెర్లిన్‌కు రష్యన్ టాంకుదళం

అమెరికాలో వార్త ఇంకా ధృవపడలేదట

బెర్లిన్ అక్టోబరు 27

తూర్పు బెర్లిన్‌లోకి 30 సోవియట్ టాంకులు గతరాత్రి ప్రవేశించాయి.

రష్యన్ యూనిఫారం ధరించిన పాయింట్ పెనిషులు యీ టాంకులతో తూర్పుబెర్లిన్‌కు వచ్చిన విషయాన్ని అమెరికాదేశాంగశాఖలో ధృవపడలేదు అందువల్ల యీ విషయమై ఎలాంటి వ్యాఖ్య చెయడానికి నీతిశాఖవారు విదేశాంగ శాఖ నిరాకరిస్తున్నారు.

పశ్చిమ బెర్లిన్‌కు బ్రిటిష్ టాంకులు

ఇదిలావుండగా యీ ఉదయం పశ్చిమ బెర్లిన్‌కు బ్రిటిష్ వెంబూవియన్ టాంకులలో బ్రిటిష్ పెనిషులు ఒకటి పశ్చిమ బెర్లిన్ సరిహద్దుకు చేరుకుంది.

తూర్పు-పశ్చిమ బెర్లిన్ సరిహద్దులోని బ్రాండెన్‌బర్గ్ గేటుకు 300 గజాలదూరంలో టీట్ స్టాగ్ భవనం పైకప్పుపై అక్కడి వున్న బ్రిటిష్‌దళాలకు అదనపు సహాయంగా యీ టాంకుదళం వచ్చింది. ఇక్కడి రెండు వైపుల సరిహద్దును బ్రిటిష్ సైన్యం గస్తీ కాస్తున్నది.

నాగపూర్ యూనివర్సిటీ యం. బి. బి. యస్. కోర్సు

వైద్యశాస్త్ర డిప్లోమా వారులకు ప్రవేశం

నాగపూర్ అక్టోబరు 27

నాగపూరు వైద్యశాస్త్ర డిపోమావారు యం. బి. బి. యస్ కోర్సులో చేర్చుకోడానికి నాగపూరు యూనివర్సిటీ అనుమతించింది.

ఇది డిపోమాదారులకు సౌకర్యం కలిగించే అరిగి సౌలభ్యం కలిగించేదిగా వుంటుందని ఆరోగ్య శాఖామంత్రి శ్రీ శ్రీనివాస్ భాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

16 దేశాల కార్మిక సంఘాల ఖండన

లండన్, అక్టోబరు 27

గిప్పాన్ప్రభుత్వం ఇటీవల 50 మెగాటన్నుల బాంబు పరీక్షను 16 దేశాలకు చెందిన కార్మిక నాయకులు ఖండించారు.

పారిశ్రామిక సంఘాల అంతర్జాతీయ సమాఖ్యతో అఫిలియేట్ అయిన యీ సంఘాలు, రష్యా ప్రభుత్వం యీ అమానవీయ చర్యకు అధికారణ తెలిపాలని తమ ప్రభుత్వాలను కోరాయి.

పశ్చిమ జర్మనీ అమెరికా హాలండు, ఇటలీ, డెన్మార్కు, ఫిన్లాండు నార్వే ఆస్ట్రేలియా, ఇండియా గ్రీసు ఇజేల్, స్విట్జర్లాండు ఫ్రాన్సు, కెనడా, బ్రిటన్‌లు యీ సమాఖ్య పరిధిలో పరస్పరాన్నవి దేశాలు.

నవభారత నిర్మాణం ప్రదర్శన

అక్టోబరు 27 నుంచి నవంబరు 2 వరకు

హైదరాబాద్ అక్టోబరు 27

అక్టోబరు 27 నుంచి నవంబరు 2 వరకు కేంద్ర సమాచార మంత్రిత్వశాఖ నాగార్జున సాగర్ ఆనకట్టప్రాంతంలో "నవభారత నిర్మాణం" అనే ప్రదర్శనను ఏర్పాటు చేస్తున్నారు.

లావోస్ రాకుమారుల సమావేశం

సౌవన్న ఫౌమా ఆహ్వానానికి బౌనోం నిరాకరణ

వియన్‌టియాన్ అక్టోబరు 27

లావోస్‌లోని ముగురు రాకుమారుల సమావేశాన్ని జార్జ్ మైదానంలో ఏర్పాటు చేయడానికి తటస్థ నాయకుడు ప్రిన్స్ సౌవన్న ఫౌమా చేస్తున్న కొత్త ప్రయత్నాన్ని మితవాద ప్రభుత్వ నాయకుడు ప్రిన్స్ బౌనోం ప్రతిపాదించారు. అంటే మితవాద ఉప ప్రధాని ఫౌమా సోరవాన్, కొన్ని పరిస్థితులలో తమ పెళ్లగంపని చూపిస్తారు.

జార్జ్ మైదానానికి పెంబళ్లే బయలుదేరి తమ్ముళ్లను ప్రిన్స్ సౌవన్న ప్రిన్స్ బౌనోంకు ఒక తంతి పంపారు.

ఈ ముగురు రాకుమారుల సమావేశం ప్రస్తుతం లావోస్—రాజధాని నగరమైన వ్యాంగ్ వోరాంగ్‌లో మాత్రమే జరగడానికి అవకాశమున్నదని జనరల్ ఫౌమా పోవవాన్ అన్నారు.

ఉరుండీ నుంచి బెల్జియం సైనికుల ఉపసంహరణ

బ్రస్సెల్స్, అక్టోబరు 26

రువాండా ఉరుండీలో వున్న బెల్జియం సైనికులలో సుమారు వేయి మందిని వచ్చే వారంలో ఉపసంహరించడానికి బెల్జియం నిశ్చయించినట్లు తెలుస్తున్నది. ఈ వేయి మంది పోగా ఇంకా వేయి మంది బెల్జియం సైనికులు ఉరుండీలో ఉంటారు.

మాలటావ్ వర్గాన్ని పార్టీనుంచి తొలగించాలి

పార్టీసమావేశంలో పలువురి ప్రసంగాలు

మాస్కో, అక్టోబరు 27

పార్టీవ్యతిరేక వర్గానికి సోవియట్ మాజీ విదేశాంగమంత్రి మాలటావ్ నిర్దాంత శత్రువుగాడని పార్టీ కార్యదర్శులలో ఒకరైన కుసినిన్ విన్న పార్టీ సమావేశంలో అన్నారు.

మిగిలిన వ్యక్తులంతా మాలటావ్, మాలెంకావ్, కగనోవిచ్‌లను పార్టీనుంచి తొలగించాలన్నారు.

వద్దా వర్తిక సంపాదకుడు పావెల్ సత్యుకార్, మాజీ సంపాదకుడైన షేపిలావ్‌ను బర్తరఫ్ చేయాలన్నారు.

కాశ్మీర్ అసెంబ్లీలో నలుగురి సభ్యత్వం రద్దు

శ్రీనగర్, అక్టోబరు 27

కాశ్మీర్ అసెంబ్లీలో నలుగురి సభ్యత్వాన్ని రద్దుచేస్తూ ఎలెక్షన్ ట్రిబ్యూనల్ విన్న తీర్పునిచ్చింది. సభ్యత్వం రద్దయిన నలుగురిలో యిద్దరు సభ్యులు అధికారపక్ష సభ్యులు. మరో యిద్దరు ప్రజాపరిషత్తు సభ్యులు.

పశ్చాత్తరబడి క్రెమ్లిన్ గోడదాటని స్టాలిన్

మాస్కో, అక్టోబరు 26

ఉక్కుమనిషిగా పర్యవేక్షించిన సోవియట్ నియంత స్టాలిన్ పేర్కొన్న పంచవర్షప్రణాళికలు ఎన్నడూ క్రెమ్లిన్ ప్రాకారాలు దాటనేలేదని, మరొక వ్యక్తితో మాట్లాడి ఎరుగనివి ప్రావ్దా పత్రిక సంపాదకుడు విచ్చిక్కుడ వర్ణించారు.

స్టాలిన్ తన జీవిత చరమాంకంలో పార్టీకి వర్గాలకు దూరమై ఏకాకిగా జీవించారని ఆయన రష్యా కమ్యూనిస్టుపార్టీ 22 వ మహాసభలో వర్ణించారు.

సోవియట్ వర్గాలు ఏలా జీవించారో, వారి సమస్యలేమిటో ఆయనకు తెలియనివి తెలుసుకోవలసిన కోర్కెకూడా ఆయనకు లేదని ప్రావ్దా సంపాదకుడు పావెల్ సాట్యూకోవ్ విమర్శించారు.

50 మెగాటన్నుల బాంబు ప్రయోగంపై సమితి చర్చ

ఐక్యరాజ్య సమితి అక్టోబరు 27

రష్యా పరీక్షించదలచిన 50 మెగాటన్నుల బాంబు ప్రయోగమును విరమింపజేయుటకు సమితి సర్వప్రతినిధి సభలో ప్రయత్నం జరుగుతున్నది.

ఈ విషయమై సోవియట్ వైదేశాంగ దేశాలు ఎనిమిది ఉమ్మడిగా ప్రవేశపెట్టిన తీర్మానంపై వాగ్వాదం జరుగుతుంది.

ఈ తీర్మానానికి అనుకూలంగా అత్యధిక సంఖ్యాకుల ఓటు బలాన్ని సంపాదించుటకు తీవ్రకృషి జరుగుతున్నది.

తీర్మానానికి అధిక సంఖ్యాకుల మద్దతు లభించకుండా చేయుటకు రష్యన్ ప్రతినిధి జోరిన్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు.

కొలంబోపథకం సలహా మండలి

సోమవారంనుండి 20 రోజులు సమావేశం

కౌలాలంపూర్, అక్టోబరు 27

కొలంబో ఎత్తకం సలహామండలి 13 వ సమావేశం అక్టోబరు 30 తేదీనుండి నవంబరు 28 తేదీవరకు యిక్కడి జరుగుతుంది. ఇండియాతో సహా 21 దేశాల ప్రతినిధులు (అధికారులు) యీ సమావేశంలో పాల్గొంటారు.

ప్రాథమికోపాధ్యాయుల జాతీయ మహాసభ

గౌహతి, అక్టోబరు 27

అఖిలభారత ప్రైమరీ ఉపాధ్యాయుల ఆరవ వార్షిక సమావేశాన్ని అస్సాం అసెంబ్లీ స్పీకర్ ప్రారంభించారు.

అమెరికా నుంచి భారతదేశానికి లభించనున్న 2 కోట్ల డాలర్ల ఋణానికి సంబంధించిన ఒప్పందంపై రాయబారి జాన్ కెన్నత్ గాల్‌బ్రెత్, కేంద్ర ఆర్థికశాఖ కార్యదర్శి శ్రీ యల్. కె. ఝా గత గురువారం నాడు సంతకాలు చేసినప్పటి దృశ్యం.

వరంగల్లు జిల్లాలో ఆస్పత్రుల దుస్థితి

ఇ. యన్. టి. డాక్టరుపై ప్రజల ఫిర్యాదుల విచారణకు ఉత్తరువు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

వరంగల్ అక్టోబరు 27

పబ్లిక్‌వర్క్స్‌శాఖ అధికారులకు గత ఆరునెలలనుంచీ ఆస్పత్రి భవనాల మరమ్మత్తుల గురించి ఎన్ని ఉత్తరాలు వ్రాసినా ఇంతవరకు ఎలాంటి చర్యతీసికోలేదని జిల్లా మెడికల్ ఆఫీసరుఅన్నారు.

అన్ని ప్రభుత్వ భవనాలు, ఆస్పత్రి భవనాలు పబ్లిక్‌వర్క్స్ శాఖవారి యాజమాన్యానే వెడుతున్నాయి.

వరంగల్లు జిల్లాలోని ఆస్పత్రి భవనాలన్నీ గత 10 ఎండనుంచీ పబ్లిక్‌వర్క్స్ శాఖలో ఉన్నాయి. వీటికి మరమ్మత్తులనేవి లేకుండా చాలా గోడలు శిథిలావస్థలో వున్నాయి. మహబూబాబాద్, ములుగు, వర్ధన్నపేట, నరసంపేట, జనగాం, చిరియాల వరిదన్న పేట తాలూకా ఆస్పత్రి భవనాలు సరియైన స్థితిలో లేవు.

ఆస్పత్రి భవనాలకు మరమ్మత్తు చేయడానికి తగిన ధనంలేదని కూడా జిల్లా మెడికల్ ఆఫీసరు అన్నారు. కొన్ని ఆస్పత్రులకు ఆవరణ గోడలులేవు. పాయిఖానాలు మూత్ర విసర్జనశాలలులేవు.

వందలు కుక్కలు స్వేచ్ఛగా విహరిస్తున్నాయి.

బయటి రోగులకు డ్రస్ చేయాలంటే ప్రమాణ వార్డులలో మరుగు అనేదిలేకుండా ఉన్నదని మెడికల్ ఆఫీసరు అన్నారు.

యం. జి. యం. ఆస్పత్రిలోని ఆరు వార్డులలో కుక్కలు తిరుగుతూ సంచరిస్తున్నాయి.

ఇక్కడి ఆస్పత్రులో నీటి సౌకర్యం కూడా లేదు.

ఆస్పత్రిలో పనిచేస్తున్న కొందరు డాక్టర్లకు ప్రైవేటు ఆస్పత్రులుండటం వల్ల, ఆస్పత్రిలో శ్రద్ధతగ్గిపోతున్నది.

ఇటీవల ఇ. యన్. టి. డాక్టరుపై డైరెక్టరుకు ఫిర్యాదు చేయటం కూడా జరిగింది. ఇక్కడి మహాత్మాగాంధి స్మారక ఆస్పత్రి మూసివేయాలనేదానిపై విచారణ జరిపించాలని డైరెక్టరు ఆదేశించినట్లు అధికారికంగా తెలుస్తున్నది.

త్వరలోనే యీ విచారణ జరుగగలదని తెలుస్తున్నది.

సిరియా ప్రధానిచే అధ్యక్షఅధికారాల స్వీకరణ

లండన్ అక్టోబరు 27

సిరియా ప్రధాని తాత్కాలికంగా అధ్యక్షుని అధికారాలను స్వీకరించినట్లు డెమాస్కస్ రేడియో ప్రసారం చేసింది.

గుంటూరుజిల్లాలో మంత్రులకు పోటీ

గుంటూరు, అక్టోబరు 27

గుంటూరు జిల్లా పెదింగివరం ఉపాధ్యక్ష ఎన్నికలో ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డికి పోటీగా స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ తాళ్లమూడి చంద్రమౌళి నిలబడుతున్నారు. స్వతంత్రపార్టీ సభ్యులు తటస్థులు వారిలు, ప్రజల కోర్కెపై శ్రీ చంద్రమౌళి పోటీకి సమ్మతించారు.

వేమూరు ఉపాధ్యక్ష ఎన్నికలో దేవాదాయ మంత్రి శ్రీ కిల్లూరి చంద్రమౌళికి పోటీగా స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ యడ్లపాటి వెంకట్రావు పోటీ చేస్తున్నారు. (స్వ.పి.)

ఆల్బేనియా పార్టీపై కుసినిన్ దాడి

మాస్కో, అక్టోబరు 27

గత సంవత్సరం జరిగిన ప్రపంచ కమ్యూనిస్టు పార్టీ మహాసభలో రిష్యా ఆల్బేనియాల మధ్య తీవ్ర వాదోపవాదాలు జరిగాయని ఒక ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు చెప్పినట్లు టాస్ వార్తా సంస్థ వర్ణించింది.

1960 నుంచీ రష్యా పార్టీపైనా, క్రుశ్చేవ్‌పైనా అనేక ఆరోపణలుచేసి ఉదే కాలను రెచ్చకొట్టినట్లు, యీ పార్టీ సమావేశంలో సోవియట్ పార్టీ కేంద్ర సంఘ కార్యదర్శి కుసినిన్ చెప్పారు.

నానావతి అపీలు: సుప్రీంకోర్టు తీర్పుకు వాయిదా

న్యూఢిల్లీ, అక్టోబరు 27

నానావతి అపీలుపై పది రోజులుగా సుప్రీం కోర్టులో జరిగిన అర్గ్యుమెంటు నేటితో పూర్తియైనా తీర్పు వాయిదా పడింది

బెర్లిన్ సంఘటనలు: తూర్పు జర్మనీ ఆక్షేపణ

బెర్లిన్ (తూర్పు), అక్టోబరు 27

ఇటీవల తూర్పు పశ్చిమ బెర్లిన్ సరిహద్దు వద్ద జరిగిన సంఘటనలపై అమెరికా వాదులు తూర్పు జర్మనీ ప్రభుత్వం ఆక్షేపణ తెలుపుతూ గత రాత్రి ఒక పత్రం పంపింది.

ఎలెక్ట్రిక్ మోటార్ పరిశ్రమకు రక్షణ

టారిఫ్ కమీషన్ శిఫారసులపై కేంద్ర ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, అక్టోబరు 27

దేశంలో ఎలక్ట్రిక్ మోటారుల ఉత్పత్తి పరిశ్రమకు మరో రెండేళ్ళపాటు రక్షణ సౌకర్యం కలిగిస్తూ కేంద్రప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయం ప్రకారం ఈ పరిశ్రమకు 1963 అక్టోబరుదాకా రక్షణ లభిస్తుంది.

స్క్విరల్‌గాజ్, స్లిప్‌రింగ్ మోటర్స్ 3 హయ శక్తి సింగిల్ ఫేజ్ మోటార్స్, చిన్న ఎలెక్ట్రిక్ మోటర్లకు యీ రక్షణ కార్యం లభిస్తుంది. ఈ పరికరాలు విదేశాలనుంచి దిగుమతయ్యే వాటిపై సుంకమును 20 శాతంకు పెంచారు.

జెనీవా అక్టోబరు 26

స్వల్పకాలిక అవసరాలకు దీర్ఘకాలిక యేర్పాట్లు ఆలోచించే విషయంలో చాక్యమెరుకువతో మసలు కోవాలని 16 రాజ్యాల జపాన్ వ్యాపార ప్రతినిధుల సమావేశం జపాన్ ప్రతినిధి విన్న హెచ్చరించారు.

ఆఫ్రికా, ఆసియాదేశాల ఆర్థిక సహకారం

డిసెంబర్ 11 నుండి ఢిల్లీలో 25 రాజ్యాల సమావేశం

న్యూఢిల్లీ, అక్టోబరు 27

ఆఫ్రికా, ఆసియాదేశాలమధ్య ఆర్థికసహకారంకు సంబంధించిన సమస్యలపై చర్చలు జరిపేందుకు వచ్చే డిసెంబరు 11 తేదీనుండి ఐదురోజులపాటు ఒక సమావేశం జరుగుతున్నది.

ఉదయఖండాలకు చెందిన 25 దేశాల ప్రతినిధులు అంతర్జాతీయ ఆర్థిక సంస్థల ప్రతినిధులు యీ సమావేశంలో పాల్గొంటారు. సమావేశాన్ని ప్రధానిసమక్షం ప్రారంభిస్తారు.

Printed by K. R. Pattabhiram B.A. for the Proprietors at the Deccan Chronicle Press, 36 Sarojini Devi Road Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal, L.M.E.E. Editor: Gora Sastri.

వ్యాపారసరళి

కొత్తూరు సీతయ్య గుప్త

ఫోన్ : 4255

శుక్రవారం 27-10-1961

100 కిలోగ్రాముల తూకంలో

సన్నబియ్యం	67-50	78-00
ముతక బియ్యం	50-00	53-00
అక్కుబిక్కు	58-00	62-00
19 నెం. బియ్యం	55-12	56-50
గోధుమ	48-00	50-00
24 నెం. బియ్యం	67-00	68-00
యస్. కె. కె. బియ్యం	66-00	67-00
కనుమ బియ్యం	60-00	61-00
కె 12	65-00	66-00
డి. బి.	62-00	62-50
తెల్ల జొన్నలు	35-00	40-00
చనా	33-00	36-00
పప్పు	28-00	30-00
పసుపు	118-00	125-00
కందులు	42-50	45-50
ఎర్ర కందులు	34-50	36-50
పెసలు	38-25	40-25
మినుములు	53-00	56-50
లంకెలు	—	—
వేరుశనగలు	42-50	47-50
ఉలవలు	31-00	32-00
బెల్లం	25-00	40-00
మిర్చి	100-00	170-00
చింతపండు	80-00	110-00
ఉల్లిగడ్డ	25-00	32-00
గోధుమ	58-00	65-00
ఎర్ర గోధుమ	53-00	53-00
మక్క గోధుమ	58-00	58-00
కనుమలు	42-00	44-00
మువ్వలు	95-00	105-00
ఇలాచిపలుకు కొత్త	61-00	71-00
.. పాతది	105-00	100-00
.. పెద్దది	—	—
ఆముదాలు	60-00	62-00
పత్తి గింజలు	28-00	35-00
మానె 10 కిలో నూనె	17-00	17-25
పెద కందివప్పు	61-00	63-00
చిన్న కందివప్పు	52-00	53-00
మినప వప్పు	75-00	76-00
పెసర వప్పు	54-00	56-50
వేరుశనగ వప్పు	54-00	55-00
వేరుశనగ వప్పు	53-00	55-00
లంకవప్పు కొత్త	38-00	40-00
దవియాలు కొత్త	63-00	65-00
ఇలాచికాయ	82-00	84-50

దెబ్బడ భూమయ్య నారాయణ

వండి బంగారం నగలవర్తకులు

సిద్దంబర్ బజార్

ఫోన్ : 5260

తేజాపు బంగారం	144-75
కిసాన్ మార్కు బిళ్ళ	145-00
పెండి పంచి తులాలకు	236-50
.. తు !	2-40
నవరసు	95-00

బొంబాయి మార్కెట్టు

బొంబాయి, అక్టోబరు 27

బులియన్ :		
పెండ రెడీ	206-95	
వాయిదా	208-15	
బంగారం రెడీ	123-80	
వాయిదా	124-80	
నవరసు	97-25	
వత్తి రెడీ (క్వింటాలు)		
బెంగాల్ రెడీ	229-00	263-00
దొరెరా	213-00	219-00
జరిల్లా	229-00	256-90
విజయాట్రోట్	259-00	293-00
విదేశీ		
కార్నాక్	1850-00	1900-00
మాడాస్	1350-00	1800-00
మానె గింజలు (వాయిదా)		
ఆముదాలు (మా)	182-25	
పేరు వెనగ (జ)	208-25	
ఆవశె (మా)	36-69	
వత్తి గింజలు(జ)	9[illegible]-00	
మానె గింజలు (రెడీ)		
పేరు వెనగ పెద్దవి	43-50	
.. (నిజాం)	44-50	
కోరమాండల్	45-50	
.. (కొత్తవి)	45-50	
ఆవశె (పెద్దవి)	39-12	
.. (చిన్నవి)	37-50	
ఆముదాలు(మద్రాసు)	33-00	
.. (పెద్దవి)	31-50	
వేరుశనగ మానె (రెడీ)	18-50	
ఆవశె మానె (రెడీ)	17-90	
ఆముదాలు మొదటివట్టు	14-80	
రెండవ రకం	14-40	
కొబ్బరి మానె	24-37	
కిర్యూరం (రెడీ)	21-00	
లవంగాలు (..)	375-00	
మిరియాలు(..)	185-00	
పాదరసం	2450-00	
రాగి తుక్కు	463 00	
సీసం	145-00	
తగరం	155-00	

దొంగలు, క్రూరమృగాల బారినుంచి మిమ్ము మీరు రక్షించుకోండి పిక్నిక్‌లలోను, ప్రయాణాలలోను నాటకాలకు ఉపయోగ పడుతుంది. అరు ఆటోమాటిక్ పాట్లు. తేలిక. భయంకరమైన నిప్పు రవ్వలు అన్ని అపాయాల నుంచి కాపాడుతాయి.

ధర : నెం 777- రు 8/-.
నెం : 888- రు. 10/-
50 పాట్లు ఆటోమాటిక్ రివాల్వరు.
నెం. 999- రు. 15/-
25పాట్లు ఉచితం. అదనంగా రు 5/-కు 100 పాట్లు. లెదర్ కేసుకు రు 6/- పోస్టేజి రు. 2/-.

JAPANESE AGENCY
Ashwani House Cawasji Patel St. Bombay-1.

జామ్-బక్
శమనపర్చి మాన్పును !

మీరు జామ్-బక్‌ను వాడితే తక్షణ ఉపశమనం పొందుతారు. ఎందుకనగా, దానిలో ఎన్నదిన మూలికా అంబునిరోధక ఔషధం గలదు. దద్దుర్లు, తంగేడు పొట్టు పొక్కులు, రోగ ప్రతిబంధక జామ్-బక్‌ను వాడండి. ఆయింట్‌మెంటు జామ్-బక్‌లో మీకు తక్షణ ఉపశమనం గలుగును. దీనితో ఇంకు గ్రాన్యులు మానెలు లేవని గ్యారంటీ చేయబడినది.

ఇది మందుల వ్యాపారు లందరివద్దను దొరుకును. సి. జి. పుర్‌ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ బొంబాయి.

సోల్ ఏజంట్లు: దాదా అండ్ కో, 86 సైనియవ్వవాయక్ వీధి, బొంబాయి-3.



నేడే చూడండి! నేడే చూడండి!!

గోల్డెన్ ఫిలిమ్స్ సమర్పించు-తూనీవాకర్ నిర్మించిన

వాంటెడ్

విజయకుమార్, వయ్యాదాన్ తదితరులు ఎన్ ఎ అన్సారీ హెరాల్డ్.

రాయల్ హైదరాబాద్ | ప్రకాశ్ మంగళ్‌హాట్ | ప్యారడైజ్ సికింద్రాబాద్

3 ఆటలు: 3-15, 6-15, 9-30

— శ్రీ బాలాజీ ఎక్స్‌ప్రెస్ రిలీజ్ —